# వాస్తవం

డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

ఆదివారం
25.01.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)







# రేవంత్‌ది రాజకీయమే?

## కేసీఆర్‌తో కుస్తీ...బాబుతో దోస్తీ ఏదైనా ఒకటే..టార్గెట్ మాత్రం అదే..





కె.ఆర్ ఉన్నమాట

- పార్టీకి బొగ్గు మసి అంటినా డోంట్‌కేర్
- మంత్రులకు వ్యతిరేకంగా కథనాలొచ్చినా నో రెస్పాన్స్
- తెలుగుదేశం అనుకూల ప్రకటనల వెనక మర్మం ఏంటి?
- కమలనాథులతో కల్సిపోవడం వెనక ఉన్న మతలబు ఏంటి?
- కేటీఆర్‌పైన కల్వకుంట్ల కవిత అస్త్రాన్ని వాడుతున్నదెవరు?
- మల్లు భట్టికి బొగ్గు మసి అంటించిందెవరు?

4



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చుట్టూ వివాదాలు,స్కాంల మబ్బులు కమ్ముకుంటున్నాయి.సింగరేణిలో భారీ కుంభకోణం జరిగిందని దీనికి కింగ్ పిన్‌గా సీఎం రేవంత్ బావమర్ది సృజన్ రెడ్డి ఉన్నారని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ బలంగా ఆరోపణలు చేస్తోంది. సింగరేణిలో రేవంత్ రెడ్డి బావమర్ది పాగా వేసి వందల కోట్ల రూపాలయల టెండర్లను అక్రమ పద్ధతిలో దక్కించుకున్నారని,ఈ విషయాన్ని ప్రశ్నించినందుకే సిట్ పేరిట తమను కేసులతో వేధిస్తున్నారని బీఆర్ఎస్ అగ్రనేతలు కేటీఆర్,హరీశ్ రావులు తీవ్రమైన ఆరోపణలు చేస్తున్నారు. సింగరేణిలో సీఎం రేవంత్ రెడ్డి బామ్మర్ది అతని బినామీల పేర్లతో చేపట్టిన స్కామ్‌ల వివరాలన్నింటినీ ఆధారాలతో బయటపెడతామని వారు హెచ్చరిస్తున్నారు. మరోవైపు నైనీ బొగ్గు బ్లాకుల వ్యవహారంలో తనను అవినీతిపరునిగా జనం ముందు నిలబెట్టారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సింగరేణి గుట్టు మొత్తం విప్పే పనిలో ఉన్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది.

### హాఫ్ సెంచరీతో

# చెలరేగిన మాత్రే..

### అజేయంగా సూపర్ సిక్స్‌కు టీమిండియా



11

పురుషుల అండర్ 19 ప్రపంచకప్‌లో భారత జట్టు అజేయంగా దూసుకెళ్తోంది. వర్ష కారణంగా 37 ఓవర్లకు కుదించిన పోరులో న్యూజిలాండ్‌పై టీమిండియా జయభేరి మోగించింది. డక్‌వర్త్ లూయిస్‌ప్రకారం స్వల్ప లక్ష్యాన్ని 13.3 ఓవర్లలోనే ఛేదించి సూపర్ సిక్స్‌కు దూసుకెళ్లింది. అంబ్రిష్(4-29), హెనిల్ పటేల్(3-23)లు ప్రత్యర్థిని కట్టడి చేయగా.. కెప్టెన్ ఆయుష్ మాత్రే(53), వైభవ్ సూర్యవంశీ(40)లు ఆకాశమే హద్దుగా విరుచుకుపడ్డారు. వీరి విధ్వంసంతో ఏడు వికెట్ల తేడాతో టీమిండియా జయకేతనం ఎగురవేసి తర్వాతి దశకు అర్హత సాధించింది.

# సింగరేణిపై కట్టు కథలు

### ఎవరి ప్రయోజనాల కోసమే రాతలు

### బొగ్గు బావుల్లో ఏ రాబందులను వాలనివ్వ

### తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి

**హైదరాబాద్, జనవరి 24:**

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ పై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తీవ్రంగా ఖండించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణిపై కట్టుకథలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వంపై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. సింగరేణి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా కొందరు రాతలు రాస్తున్నారని, ఈ నినాదాల వెనుక ఎవరి ప్రయోజనాలు దాగున్నాయి? అంటూ ప్రశ్నలు సంధించారు. అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థపై నిందలు మోపుతూ, కార్మికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారని డిప్యూటీ సీఎం ఆగ్రహించారు.'ఒకరు కథనం రాశారు, మరొకరు లేఖ రాశారు, ఇంకొకరు విచారణకు ఆదేశించారు, ఈ ముగ్గురికీ ఉన్న సంబంధం ఏంటి' అని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. సింగరేణి అటానమస్ సంస్థ అని, అన్ని నిర్ణయాలు వారే తీసుకుంటారని భట్టి తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రావడం, విచారణ జరిపించడాన్న స్వాగతిస్తున్నామని చెప్పారు. సింగరేణిలో తాను వచ్చాకే సైట్ విజిట్ నిబంధన వచ్చిందని ప్రచారం దురుద్దేశంతో రాసిన ఓ కథనం ఆధారంగా ఒక నేత లేఖ రాశారని, అపోహలు పెరుగుతాయని వెంటనే టెండర్లు రద్దు చేశామని భట్టి తెలిపారు. నైనీ కోల్ బ్లాక్‌లకు బీఆర్ఎస్ హయాంలోనే టెండర్లు పిలిచారని, దేశంలో ఏ మైనింగ్ యాక్టివిటీలోనూ డీజిల్ సప్లయ్ చేసే పరిస్థితి లేదని చెప్పారు. 2022లో నైనీ బ్లాక్ టెండర్లలో డీజిల్ విధానం మార్చారని వెల్లడించారు. సింగరేణి 25 టెండర్లలో 20 బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 5 టెండర్లే జరిగాయని ఉపముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటివరకు కాంగ్రెస్‌కు సంబంధించిన ఎవరికీ టెండర్లు రాలేదని అన్నారు. సృజన్‌రెడ్డితో సీఎంకు సంబంధాలున్నాయన్న వార్తల్లో నిజం లేదన్నారు. సృజన్‌రెడ్డి కంపెనీ శోధ కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ అని, ఎండీ దీప్తి రెడ్డి



కందాల కూతురు అని, సృజన్‌రెడ్డి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే అల్లుడని భట్టి వివరించారు.మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావుకు అసలు ఏం కావాలని, కేంద్రానికి ఎందుకు లేఖలు రాస్తున్నారని ఉపముఖ్యమంత్రి ప్రశ్నించారు. 2014 నుంచి ఇప్పటివరకు జరిగిన అన్ని టెండర్లపై విచారణ జరపాలని తనకు లేఖ రాయాలన్నారు. తాడిచర్ల నుంచి నైనీ వరకు అన్నింటిపై దర్యాప్తు చేద్దామని అన్నారు. సీఎం రేవంత్ రాగానే చర్చించి విచారణకు ఆదేశిస్తామని చెప్పారు. తాను ఆస్తులు కూడబెట్టుకోవడానికి రాజకీయాల్లో రాలేదని, బొగ్గు బావుల్లో ఏ రాబందులను వాలనివ్వనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

# ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

**వాస్తవం:ఎల్లారెడ్డిపేట, జనవరి 25:**



స్థానిక ఎల్లారెడ్డిపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ క్యాతం సత్యనారాయణ, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి గజ్జెల గంగాధర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రతి పౌరుడు తన ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని, ముఖ్యంగా యువత తప్పనిసరిగా ఓటరు నమోదు చేసుకుని ఎన్నికల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ క్యాతం సత్యనారాయణ మాట్లాడుతూ, జాతీయ ఓటరు దినోత్సవం వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో పౌర బాధ్యతలు, ప్రజాస్వామ్య విలువలు పెంపొందించ డంలో ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యా ర్థులతో ఓటరు అవగాహన ప్రతిజ్ఞ చేయించగా, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణలో భారత ఎన్నికల సంఘం పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వాసర వెని పరుశురాములు, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, నిరటి విష్ణుప్రసాద్, బుట్ట కవిత, జతోటు శ్రీను, అనుముల రవిచంద్ర, వెల్దండి సౌమ్య, ఆగోళం గౌతమి పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ



**వాస్తవం : అక్కన్నపేట**

అక్కన్నపేట మండల కేంద్రంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు చింతల మల్లారెడ్డి వార్డ్ మెంబర్లు నకీర్తి మునిరాజ్, మంద మహేందర్, గొట్టె రేణుక మహేందర్, మాజీ సర్పంచ్ కాశబోయిన ఎల్లయ్య, కాంగ్రెస్ నాయకులు మట్టెల కనకయ్య, లింగాల శాంతయ్య, మహిళా కాంగ్రెస్ నాయకులు జాగిరి పరమేశ్వరి, మేకల సునీత కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కాలువలకు నీళ్లు వదలండి



**వాస్తవం : జగదేవపూర్**

కాళేశ్వరం కాలువలకు నీరు వదిలి రైతుల పంటలను కాపాడాలని కోరుతూ కుకునూరు పల్లి మండలం రాయవరం గ్రామానికి చెందిన రైతులు గ్రామ సర్పంచి రమేష్ గౌడ్‌తో కలిసి కాళేశ్వరం కాలవ డి ఈ రూప్ సింగ్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రాయవరం సర్పంచ్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ గతంలో కాకుండా ఈ ఏదాది చాలా మంది రైతులు వరి పంటలను సాగు చేయడం జరుగుతుందన్నారు. పత్తి పంటల కంటే వరి పంటలు సాగు చేయడం వల్ల యాసంగిలో నీటి కొరత వచ్చిందని వివరించారు. కాలువలను నమ్ముకొని ఎంతోమంది రైతులు వరి పంటను సాగు చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం కాలువలో నీరు లేకపోవడం వల్ల నాట్లు వేసే పనులు ఆలస్యంగా కొనసాగుతున్నయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా మొక్కజొన్న పంటలు సాగుచేసిన రైతులు కూడా ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఇరిగేషన్ అధికారులు కాలువలకు నీరు విడుదల చేయాలని కోరారు.

# ఉపాధిలో గాంధీ పేరు తొలగిస్తే మరో ఉద్యమం

**వాస్తవం : కొమురవెల్లి**



కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బడుగు బలహీన వర్గాలకు ఉపాధి కల్పించేందుకు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరుతో అప్పటి యూపీఏ ప్రభుత్వం ఏర్పాటు చేసింది కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును తొలగిస్తే మరో ఉద్యమానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మర్రిముచ్చాల సర్పంచ్ జంగని రవి అన్నారు. కేంద్ర ప్రభుత్వం గాంధీ పేరు తొలగించడానికి నిరసనగా ఏఐసీసీ, పీసీసీ పిలుపులో భాగంగా జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప రెడ్డి , సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షులు అంక్షరెడ్డి ఆదేశాలమేరకు కొమరవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ సూచనల మేరకు శనివారం గ్రామాలలో ఉపాధి హామీ పనిచేసే వాళ్ళ దగ్గరికి వెళ్లి ఈ పథకం రద్దు చేస్తే వచ్చే నష్టాలను వారికి తెలియజేశారు. ఈ సందర్భంగా జంగని రవి మాట్లాడుతూ దేశం కోసం శాంతియుతంగా ఉద్యమం చేసి స్వాతంత్రం తెచ్చిన జాతిపిత మహాత్మా గాంధీని ప్రపంచదేశాలు పూజిస్తుంటే మనదేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరు ఉనికి లేకుండా చేయడానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని అన్నారు. అలాగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలకు రచించిన చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడానికి పూనుకుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ స్వరాజ్యం ఇచ్చిన స్ఫూర్తితో కాంగ్రెస్ కార్యకర్తలు మహాత్మా గాంధీ పేరు మార్పు నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్ర ఆందోళనను చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బద్దిపడగా రఘుపతి రెడ్డి, వార్డ్ మెంబర్లు చింతల శ్రీరామ్,దారా రాజు,చుంచు, శ్రీనివాస్ వంగ,సంజీవరెడ్డి,వంగ రాజిరెడ్డి,వంగ కిష్టారెడ్డి,రంగు అయిలేని గౌడ్, వంగ నర్సిరెడ్డి,జంగని ప్రభాకర్,చుంచు ప్రభాకర్,ఎంటే రాజు,చుంచు నరసయ్య ,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి విస్తృత ఏర్పాట్లు



**వాస్తవం : వేములవాడ :** వేములవాడలో రాబోయే మహాశివరాత్రి జాతరను పురస్కరించుకుని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తృత ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పరిసరాల్లో అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో ఎలక్ట్రికల్ ట్రాన్స్‌ఫార్మర్లకు ఆయిల్ మార్పు పనులు చేపట్టి, నిరంతర విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లు చేస్తున్నారు. అదేవిధంగా భక్తుల సౌకర్యార్థం చలువ పందిర్లు ఏర్పాటు చేయడంతో పాటు, ఆలయం మరియు పరిసర ప్రాంతాల్లో అవసరమైన చోట్ల విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# చదువుతోపాటు ఆరోగ్యం ముఖ్యమే

**- త్రిబుల్ గ్రామ సర్పంచ్ రజిత**

**వాస్తవం : జగదేవపూర్**

విద్యార్థులకు చదువుతోపాటు ఆరోగ్యం కూడా ముఖ్యమని గ్రామ సర్పంచ్ రజిత పరుశురాం పేర్కొన్నారు. శనివారం జగదేవపూర్ మండలం తిగుల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐకేఏస్ కెరీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పాఠశా లలో ఉన్న ప్రతి విద్యార్థికి వైద్యులు వై ద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలో ఫౌండేషన్ ద్వారా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎంతో మంది విద్యార్థులు ఉపవాసంతో పాఠశాలలకు వచ్చి అనారోగ్యం బారిన పడకుండా ఆరోగ్యమే ముఖ్యంగా పాఠశాలకు రావడం మంచిదన్నారు. ఉదయం తప్పకుండా విద్యార్థులు భోజనం చేసి పాఠశాలకు రావాలని కోరారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తారని వివరించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రతిభకు పదును పెట్టి పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం అందుతుందని విద్యార్థులు ఇటు పాఠశాల అటు ఇంటి భోజనాన్ని కాకుండా ఆరు బయట లభించే భోజనాన్ని తీసుకోవడం వలన అనారోగ్యం పాడిన పడతారని వివరించారు. ఫౌండేషన్ ద్వారా ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టడం హర్ష నియమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు, వైద్యులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# బాలికల శ్రేయస్సే భవితకు మార్గం



**వాస్తవం : జగదేవపూర్**

జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఇటిక్యాల ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన బాలికల విద్యా చైతన్య కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథిగా దీనా రాజలింగం మాట్లాడుతూ బాలికల శ్రేయస్సే భవితకు మార్గమని ప్రతి ఆడబిడ్డ చదివి అన్ని రంగాల్లో రాణించినపుడే ఈ దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఉప సర్పంచ్ నరేష్ మాట్లాడుతూ పాఠశాలలో చిన్నారి బాలికలు భారత దేశ వీర నారీమణులు, ప్రముఖ మహిళామనుల వేషాధారణలో వారి సేవలను జ్ఞప్తికి తెచ్చారని అభినందించారు.మాజీ సర్పంచ్ శేఖర్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం ఉపాధ్యాయ బృందం కృషి చేస్తుందని వారికి మేము తోడ్పాటుగా ఉంటామని పాఠశాలకు సౌండ్ సిస్టం మరియు షూస్, యూనిఫామ్ ఇప్పిస్తామని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ మాట్లాడుతూ దాతల సహకారం ఉంటే పాఠశాల విద్యార్థులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు స్కూల్ బ్యాండ్ ను డొనేట్ చేసిన పాఠశాల ఉపాధ్యాయని మంజులను గ్రామ సర్పంచ్ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఐలయ్య, నాయకులు రాజలింగం, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్యామయ్య, పాఠశాల ఉపాధ్యాయులు నరేందర్, శ్రీనివాస్ రెడ్డి, మంజుల, భవాని, కమ్రుద్దీన్, అనురాధ, సుశీల, మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిపై దృష్టి సారిద్దాం

## సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు




**వాస్తవం:రామగిరి**

గ్రామాభివృద్ధిపై దృష్టి సారిద్దాం అందరి సహకారం అవసరమని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు.శనివారం రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో మొట్టమొదటి గ్రామసభ జరిగింది.స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు.ప్రజల సహకారంతోపాటు స్థానిక అన్ని పార్టీల రాజకీయ నాయకులు కూడా అభివృద్ధిలో సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా గ్రామంలో కావలసిన సిమెంటు రోడ్లు డ్రైనేజీలు ఇతర సమస్యలపై తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భాద్రపు ప్రవళిక ప్రశాంత్,సెక్రటరీ గంగుల సంతోష్, వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్,కెక్కర్ల ఉష అశోక్,జక్కుల పద్మ చందన్,కలవేన రవి, ఖండే. సాహితీ పోచం,బత్తిని ప్రశాంత్,అల్లి రమేష్, పున్నశీ మణి తేజ,జుట్టు యశోద సత్యనారాయణ,బత్తుల రాజమణి రమేష్, ఏ.ఈ.ఓ గుడికందుల అరవింద్ ,జీపీఓ వెంకటేశ్వర్లు, ఎం.ఎల్. హెచ్.పీ కర్ర వుల నవ్య, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్, ఫీల్డ్ అస్సిటెంట్ సందేవేన జ్యోతి కుమార్,ఏ.ఎన్.ఎం గడ్డం సునీత పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా...

## బాసం సంతోష్ కుమార్...

**వాస్తవం : బాన్సువాడ:**

బాన్సువాడ మున్సిపాలిటీకి త్వరలో జరగనున్న ఎన్నికల్లో భాగంగా 2 వ వార్డు ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని కాంగ్రెస్ యువ నాయకుడు బాసం సంతోష్ కుమార్ కోరారు.మా నాన్న, స్వర్గీయ బాసం రాజులు సుమారు 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ స్థానిక ప్రజలకు ఎన్నో సేవలు అందించారని గుర్తు చేశారు. రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ వెంటే ఉంటు, 2 వ వార్డు ప్రజల సాధక బాధకాలు తెలుసుకుంటూ ఏదైనా సమస్య ఉంటే ప్రత్యేకంగా వారి ఇంటికి వెళ్లి సమస్యలను పరిష్కరించే వారన్నారు. నేను కూడా ఆయన బాటలో నడుస్తూ పద్మశాలి బిడ్డను అయిన నాకు ఈసారి రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్‌గా అవకాశం కల్పిస్తే మరిన్ని సేవలు అందిస్తానని, సమాజ సేవకు మరింత ఉత్సాహంతో పనిచేస్తానని అన్నారు. 2 వ వార్డు ప్రజల సమస్యలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉందని, పెద్దలు అవకాశం కల్పించి, ఆశీర్వదిస్తే, స్థానికంగా ఉండి, ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తానని అన్నారు. మా నాన్న ఆశయ సాధనకు ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటానని, స్థానిక ప్రజలకు ఎల్లప్పుడూ సేవ చేస్తూ మంచి పేరు, ప్రఖ్యాతలు సాధిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. రిజర్వేషన్ కలిసి రావడంతో పార్టీ పెద్దలకు విజ్ఞప్తి చేయడం జరిగిందని, ప్రజా సేవకు అవకాశం కల్పించాలని కోరారు. గతంలో సేవా కార్యక్రమాలతో పాటు, ఇరువురిలకు



ప్రభుత్వం నుంచి వచ్చిన సంక్షేమ పథకాలను ఇంటింటా చేరవేసేందుకు కృషి చేసినట్లు వివరించారు. యువ కున్ని అయిన నాకు మరింత ఉత్సా హంగా పనిచేసేలా ప్రజా సంక్షేమం కోసం పాటుపడేలా అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

# చేనేత కార్మికుల రుణమాఫీ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే



**వాస్తవం : మోత్కూర్**

తెలంగాణ రాష్ట్రంలో చేనేత కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిషలు కృషి చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు.శనివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ఇక్కత్ హ్యాండ్లూమ్ క్లస్టర్‌లో 20 మంది చేనేత కార్మికులకు రూ.14 లక్షల చేనేత రుణమాఫీ చెక్కులను ఎమ్మెల్యే సామేలు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేల్ మాట్లాడుతూ గత ప్రభు త్వంలో చేనేత కార్మికులకు రుణమాఫీ చేస్తామని ప్రగల్భాలు పలికిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఎక్కడా కూడా రుణమాఫీ చేయలేదని విమర్శించారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో చేనేత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రుణమాఫీ చేయడం హర్షనీయమన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగం తర్వాత చేనేత కార్మిక రంగం అతిపెద్దదని, సంక్షోభంలో ఉన్న చేనేత రంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పరుస్తుందన్నారు.చేనేత కార్మికుల ఆకలి చావులకు కాంగ్రెస్ ప్రభుత్వం దారి చూపుతుందన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ



**వాస్తవం:మనోహరాబాద్:**

మనోహరాబాద్ మండల్ జీడిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చిట్కుల లక్ష్మీ రాంరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు,మనోహరాబాద్ తాజా మాజీ సర్పంచ్,ట్రస్ట్ చైర్మన్ చిట్కుల మహిపాల్ రెడ్డి క్రీడా దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడా రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు.సి ఎల్ ఆర్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు ఎలాంటి సహకారం కావాలన్నా అందిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్,నూతన పాలకవర్గ సభ్యులు, నాయకులు మన్నె ధర్మేంద్ర ముదిరాజ్,శ్రీకాంత్, కిట్టు,యువకులు,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.


సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి
సంపాదకత్వం,సారథ్యంలో
నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
ఉన్నది ఉన్నట్లుగా
5యేండ్లుగా
నిరాటకంగా వెలువడుతూ
రెండు తెలుగు రాష్ట్రాల్లో
అశేష పాఠాకాదరణ పొందిన
నిఖార్సయిన
తెలుగు డిజిటల్ దినపత్రిక
వాస్తవం మీడియాకు
ఖాళీల మేర విలేకర్లు కావలెను

విలేకర్లు కావలెను




వివరాలకు..
9618616110
8074124190

వాస్తవం డెయిలీ.ఇన్
డిజిటల్ పత్రిక
ఉన్నది ఉన్నట్లుగా



జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190

# రేవంత్‌ది రాజకీయమే

## బాబుతో దోస్తీ..కేసీఆర్‌తో కుస్తీ
## ఏదైనా ఒకటే.. టార్గెట్ అదే







కె.ఆర్ ఉన్నమాట

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చుట్టూ వివాదాలు,స్కాంల మబ్బులు కమ్ముకుంటున్నాయి.సింగరేణిలో భారీ కుంభకోణం జరిగిందని దీనికి కింగ్ పిన్‌గా సీఎం రేవంత్ బావమర్ది సృజన్ రెడ్డి ఉన్నారని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ బలంగా ఆరోపణలు చేస్తోంది.సింగరేణిలో రేవంత్ రెడ్డి బావమర్ది పాగా వేసి వందల కోట్ల రూపాయల టెండర్లను అక్రమ పద్ధతిలో దక్కించుకున్నారని,ఈ విషయాన్ని ప్రశ్నించినందుకే సిట్ పేరిట తమను కేసులతో వేధిస్తున్నారని బీఆర్ఎస్ అగ్రనేతలు కేటీఆర్,హరీశ్ రావులు తీవ్రమైన ఆరోపణలు చేస్తున్నారు.సింగరేణిలో సీఎం రేవంత్ రెడ్డి బామ్మర్ది అతని బినామీల పేర్లతో చేపట్టిన స్కామ్‌ల వివరాలన్నింటినీ ఆధారాలతో బయటపెడతామని వారు హెచ్చరిస్తున్నారు.మరోవైపు నైని బొగ్గు బ్లాకుల వ్యవహారంలో తనను అవినీతి పరునిగా జనం ముందు నిలబెట్టారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సింగరేణి గుట్టు మొత్తం విప్పే పనిలో ఉన్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. నైని బొగ్గు గనుల టెండర్లు ప్రారంభం కాక ముందే అవినీతి జరిగినట్టు రాయించిన రాతల మీద ఆయన రగిలిపోతున్నారనే గుసగుసలు విన్పిస్తున్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సింగరేణిలో ఏం జరిగిందో.. ఓపెన్ కాస్టు గనుల ఓబీ టెండర్లు, కోల్ ట్రాన్స్‌పోర్టు బిడ్లు, జిలెటిన్‌స్టిక్స్ కాంట్రాక్టు తదితర అంశాలను సింగరేణి అధికారుల నుంచి సమాచారం తెప్పించుకుని మొత్తం గుట్టును తవ్వి తీస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి.నైని బొగ్గు గనుల వ్యవహారంపై కేంద్ర మంత్రిత్వ శాఖ వేసిన సాంకేతిక కమిటీ సభ్యులతో భట్టి సమావేశమైనట్టు తెలిసింది. అదేవిధంగా సింగరేణి మాజీ ఉన్నతాధికారితో కూడా భట్టి విక్రమార్క సుదీర్ఘ చర్చలు జరిపి సమాచారాన్ని, ఫైళ్లను తెప్పించుకుని అధ్యయనం చేసినట్టుగా తెలుస్తోంది.మొత్తం మీద తన మీద ఆంధ్రజ్యోతి పత్రికలో వచ్చిన కథనంపై భట్టి విక్రమార్క రగిలిపోతున్నారని,అసలు సింగరేణిలో నెలకొన్న కుంభకోణాల గుట్టు మొత్తం అధిష్టానం ముందు విప్పాలనే వ్యూహంలో డిప్యూటీ సీఎం ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది.ఇదంతా ఇలా ఉంటే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో రేవంత్ సర్కార్ దూకుడు ప్రదర్శిస్తోంది. ఈ కేసు దర్యాప్తు చేయడానికి సజ్జనార్ నేతృత్వంలోని ప్రత్యేక సిట్ అధికారులు మాజీ మంత్రులు హరీశ్ రావు,కేటీఆర్‌లను సుదీర్ఘంగా విచారించడంతో రాష్ట్రంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. తదుపరి మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చి విచారిస్తారనే ప్రచారం ఊపందుకున్నది.సింగరేణిలో సీఎం రేవంత్ బామ్మర్ది కుంభకోణాలను బయటకి తీస్తున్నందుకే డైవర్షన్ పాలిట్రిక్స్‌ని రేవంత్ చేపడుతున్నారని బీఆర్ఎస్ అగ్రనేతలు విమర్శలు చేస్తున్నారు.తాజాగా సింగరేణిలో మరో భారీ కుంభకోణం జరిగిందని మాజీ మంత్రి హరీష్ ఆరోపించడం మరింత కాక రేపుతోంది.ఓ వైపు సింగరేణిలో భారీ స్కామ్‌లు అంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ ఆరోపణలు చేస్తుండగా మరోవైపు ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ అంటూ బీఆర్ఎస్ అగ్రనేతలపై సిట్ విచారణలు రాష్ట్రంలో రాజకీయం వేడెక్కెలా చేస్తున్నాయి.అయితే ఫోన్‌ట్యాపింగ్ విచారణలో అలా అధికారులు అలా అడిగారు..వీరు విచారణ చేశారు..ఈ ఈ ప్రశ్నలు వేశారు..అంటే రహస్యంగా జరిగే విచారణ వివరాలను కొన్ని మీడియాల్లో కథనాలు వేయడం చూస్తే దీనివెనక మీడియా అత్యుత్సాహమో లేక కావాలనే మీడియా సంస్థలకు లీకులు ఇస్తున్నారో తెలియాల్సి ఉంది.లీకులతో తమ వ్యక్తిత్వాన్ని హననం చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ కేటీఆర్ మండిపడ్డారు.తనని ఒంటరిగానే సిట్ అధికారులు విచారించరాని మరే రావు తన పక్కన లేరని కేటీఆర్ మండిపడ్డారు. అయితే మీడియాలో మాత్రం మాజీ పోలీసు అధికారి రాధాకిషన్‌రావుతో కలిపి కేటీఆర్‌ని విచారిస్తున్నారంటూ కొన్ని మీడియాల్లో కథనాలు రావడం గమనార్థం.అనంతరం సిట్ చీఫ్ సజ్జనార్ లీకులు,అసత్య కథనాలతో తమకు సంబంధం లేదని కేటీఆర్‌ని ఒంటరిగానే విచారించామని తేల్చిచెప్పడం విశేషం. అయితే రాష్ట్ర రాజకీయాలంతా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపైన మాత్రమే చర్చించాలనే ప్రయత్నం కొన్ని మీడియా సంస్థల ద్వారా జరుగుతున్నట్లుగా పరిస్థితులను బట్టి అర్థం చేసుకోవాలి.ఓ పక్క సింగరేణి బొగ్గు స్కాంలపై ఆరోపణలు చుట్టిముడుతున్న వేళ ఆ ఆరోపణలపై రేవంత్ ప్రభుత్వం సరియైన వివరణ ఇంతవరకూ ఇవ్వకపోవడం గమనార్హం. పైగా సీఎం రేవంత్ రెడ్డి అనుకూల మీడియా ఆంధ్రజ్యోతి పత్రికలోనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వ్యతిరేకంగా నైనీ బొగ్గు బ్లాకుల వ్యవహారంలో అవినీతి అంటూ కథనం రావడంతో ఈ వ్యవహారంలో ప్రభుత్వం పూర్తిగా ఇరుక్కుపోయినట్లయింది.ఈ పరిస్థితుల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ అగ్రనేతలు రోజుకో స్కాం అంటూ ఆరోపణలు చేస్తుండటంతో సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా ఇరకాటంలో పడిపోయారని అంటున్నారు.అసలు ఈ సింగరేణిలో తన బామ్మర్ది సృజన్‌రెడ్డికి కాంట్రాక్టులు ఉన్నాయా? ఉంటే ఏ సంవత్సరాలలో టెండర్లు దక్కించుకున్నారు? ఆయన ఎప్పటినుంచి ఈ కాంట్రాక్టులను చేపడుతున్నారు? అసలు మొదటి నుంచి ఆయన చేస్తున్న వ్యాపారం ఏంటనే వివరాలను రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రజలకు ఆధారాలతో వివరించాల్సి ఉంది.కానీ ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతల నుంచి వస్తున్న ఆరోపణలను,అలాగే ఆంధ్రజ్యోతి పత్రికలో వచ్చిన కథనంపై ఇంతవరకూ స్పష్టమైన వైఖరి, చర్యలు తీసుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.అసలు ఆంధ్రజ్యోతి పత్రికలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు వ్యతిరేకంగా వచ్చిన కథనం వెనక ఉన్నది సీఎం రేవంత్ రెడ్డే అనే ఆరోపణలు తీవ్రస్థాయిలో ఉన్నాయి. వచ్చిన ఆరోపణలపై చర్యలు తీసుకోవడంలో రేవంత్ విఫలం అవడం కూడా ఈ ఆరోపణలకు బలాన్ని చేకూర్చుతున్నాయి.ఇదే అంశం రాష్ట్ర మంత్రివర్గంలో చీలికలకు దారితీసిందనే ప్రచారం ఉంది. స్వయంగా రాష్ట్ర డిప్యూటీ సీఎం మీదనే ఓ పత్రిక ఇలా కథనం రాసినప్పుడు వెంటనే తీవ్రమైన చర్యలు తీసుకోవాల్సిన సీఎం రేవంత్ రెడ్డి సరియైన రీతిలో స్పందించకపోవడంతో ఈ వ్యవహారంలో ఏదో జరిగిందనే అనుమానాలకు బలాన్ని ఇచ్చినట్లయింది.ఓ పక్క ఎన్టీవీలో మంత్రి కోమటిరెడ్డి మీద ప్రసారం అయిన అనైతిక కథనంతోపాటు మరో మంత్రి పొన్నం ప్రభాకర్ మీద కొన్ని మీడియాల్లో వచ్చిన తప్పుడు కథనాలతో రేవంత్ మంత్రివర్గం మీద ప్రజల్లో చులకన భావం ఏర్పడేలా చేసింది.దీనికంతటికి కారణం స్వంత పార్టీ నేతలనే అభిప్రాయం ఉంది. అదే విధంగా బీఆర్ఎస్‌ని బొందపెడితేనే ఎన్టీరామారావుకు అసలైన నివాళి అంటూ సీఎం రేవంత్ రెడ్డి తెలుగుదేశం కార్యకర్తలకి ఖమ్మం సభలో హితభోద చేయడం నవ్వులపాలయింది.ఓ పార్టీకి సీఎంగా ఉన్న వ్యక్తి మరో పార్టీకి పురుదు పోయాలంటూ చేసిన వ్యాఖ్యలు విమర్శలపాలయ్యాయి.ఇప్పటికే సీఎం రేవంత్ వ్యవహార శైలి మీద తెలుగుదేశం ముద్ర బలంగా ఉంటుంది.ఏపీ మాజీ సీఎం చంద్రబాబు ప్రభావం రేవంత్ మీద అధికంగా ఉందనే విమర్శలు ఎప్పటి నుంచో ఉన్నాయి.దీనికి తోడు ఆ సామాజిక వర్గం మీడియాతో కూడా రేవంత్ బాగా కల్సిపోయారు.ఓ సామాజిక వర్గం అయితే తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సర్కార్ మీద ప్రేమ కన్నా కేవలం రేవంత్ రెడ్డి సీఎంగా ఉండటం మీదనే అభిమానిస్తున్నారు.దీనికి కారణం రేవంత్ రెడ్డి చంద్రబాబుకు అనుకూలంగా ఉన్నారనే కారణంతోనే.అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి మీద తెలుగుదేశం అనుకూల మీడియా ప్రభావం విపరీతంగా ఉందని వారి మాయలో పడి వాస్తవాలను మర్చిపోతున్నారనే ఆరోపణలున్నాయి.ఓ సీఎంగా ఉన్న వ్యక్తి ఓ వర్గం మీడియా అధిపతి ఇంటికి వెళ్ళి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పడం ఏంటి? సీఎంగా అయిన కొత్తలోనే స్వయంగా సదరు మీడియా స్టూడియోకి వెళ్ళి సదరు యజమాని ముందు చేతులు కట్టుకుని కూర్చుని ఉండటంపై సర్వత్రా విస్మయం వ్యక్తం చేశారు.ఈ పరిస్థితుల్లో అలాంటి మీడియాలోనే తమ ప్రభుత్వ డిప్యూటీ సీఎం మీదనే అవినీతి కథనం వస్తే దాని వెనక ఆయన ఉన్నారని అనుకోవడం సహజమే కదా?ఇలా వస్తున్న బొగ్గు కుంభకోణంపై, మీడియాలో వచ్చిన కథనాలపై ఇంత వరకూ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన వివరణ ఇవ్వకపోవడం రాష్ట్రంలో అటు ప్రభుత్వం ఇటు కాంగ్రెస్ పార్టీకి తీరని నష్టం కల్గించే పరిణామమే. ఇంత జరుగుతున్నా రేవంత్ రెడ్డి ఎందుకు ఇలా వ్యవహరిస్తున్నారు?ఆయనకు పాలనలో అనుభవ లేమితో ఇలా జరుగుతుందా? అనే ప్రశ్న సర్వత్రా ఉంది.అయితే సీఎం రేవంత్ ఓ ప్రణాళిక ప్రకారమే..ఓ వ్యూహం ప్రకారమే పక్కా రాజకీయం చేస్తున్నారనే అర్థం చేసుకోవాలి.తను కాంగ్రెస్ వాది కాదు..తనకు కాంగ్రెస్ మూలాలతో, సిద్ధాంతాలతో పనిలేదు.పార్టీలు మారడం రేవంత్ రెడ్డికి కొత్తేమీ కాదు.తను ఈ రాష్ట్రానికి సీఎం కావాలనుకున్నారు.. ..అయ్యారు..దానికోసం అటు ఏపీ సీఎం చంద్రబాబుతో సంబంధాలను నెరిపారు. .ఆ వర్గంతో లాబీయింగ్ చేసి ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు దగ్గరయ్యి ఎందరో సీనియర్లు ఉన్న కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి వరకు ఎగబాకారు.తన రాజకీయ ఎదుగుదలకు ఓ వర్గం మీడియా మద్దతు అవసరం..అందుకోసం ఆ వర్గ మీడియాలకు అనుకూలంగా వ్యవహరిస్తుంటారు. అదే విధంగా తెలంగాణలో ఉన్న తన మాజీ పార్టీ అభిమానుల మద్దతు దక్కడానికి ఆ పార్టీ అనుకూల ప్రసంగాలు చేస్తూ ఆ పార్టీ అభిమానుల మద్దతును గంపగుత్తగా దక్కించుకున్నారు.ఇక పక్క రాష్ట్ర సీఎం ఎలా రాజకీయం చేస్తున్నారో అవన్నీ వంటబట్టించుకున్నారు.ఏపీలో అదిగో అమరావతి అంటూ చంద్రబాబు పదేళ్లుగా ఎలా ప్రజలకు వైకుంఠాన్ని చూపెడుతున్నారో కాగితాల్లో మాత్రమే ఎలా విజనరీ నేతగా కీర్తించబడుతున్నాడో అచ్చం అలానే తెలంగాణలో రేవంత్ ఫ్యూచర్ సిటీ అంటూ ఓ అద్భుత నగరాన్ని ఆవిష్కరిస్తున్నారు.ఏపీలో ప్రత్యర్థి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని స్వంత చెల్లితో ఎలా దెబ్బతీయాలో అమలు చేసి అక్కడ సక్సెస్ అయిన తీరు ఇక్కడ కేటీఆర్ మీద చెల్లెలు కవిత అస్త్రాన్ని ప్రయోగిస్తున్నారనే ప్రచారం ఉంది.ప్రతిపక్ష పార్టీ నాశనమే అధికార పక్షానికి కావాలనే వ్యూహంతోనే కవిత అడుగులు ఉంటున్నాయనే ప్రచారం ఉంది.దీనంతటికి సీఎం రేవంత్ రెడ్డే వెనక ఉండి ఆడిస్తున్నారనే విమర్శలు బలంగా ఉన్నాయి.ఇలా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అసలు సిసలు రాజకీయమే చేస్తున్నారని లోతుగా పరిశీలిస్తే అర్థమవుతుంది.ఓ పక్క తన మాట వినని మంత్రి వర్గ సహచరులు, పార్టీలో సీనియర్లను అదుపులో ఉంచుకోవడంతోపాటు ప్రత్యర్థి పార్టీని నాశనం చేయాలనే ద్విముఖ వ్యూహంతో రేవంత్ అడుగులు వేస్తున్నారనిపిస్తోంది. రాష్ట్రంలో మళ్ళీ కేసీఆర్ అనే మొలకను మొలవనివ్వను అని రేవంత్ పదేపదే శపథాలు చేయడం వెనక కూడా తను వేసుకున్న ప్రణాళిక ప్రకారమే అంటారు.అసలు రేవంత్ రెడ్డి అనే వ్యక్తి కాంగ్రెస్ వాదికాదని ఆయనకు కాంగ్రెస్ సిద్ధాంతాలతో పనిలేదని అవసరమైతే అధిష్ఠానంను కూడా తనకు వ్యతిరేకంగా పరిస్థితులున్నప్పుడు ధిక్కరించే రాజకీయమే రేవంత్ వ్యూహమని అంటారు. ఇందుకోసం తన బలం అంటూ కొంతమంది ప్రజాప్రతినిధులను తయారు చేసుకోవడం,రాష్ట్రంలో బీజేపీ,తెలుగుదేశం,జనసేన కూటమిలకు ప్రాణం పోయడం తీరా వచ్చే ఎన్నికల్లో హంగు ఏర్పడే సందర్భంలో తనని కాదనే సందర్భంలో తన వర్గాన్ని చీల్చి కూటమి మద్దతుతో మళ్ళీ అధికారాన్ని చేపట్టడమనే ఎత్తుగడ రేవంత్ వేస్తున్నారనే గుసగుసలు ఉన్నాయి. ఇటీవల తరచుగా మరో పదేళ్లు నేనే సీఎం అంటూ ఆయన ప్రసంగించడం వెనక మర్మం అదే అనేవారున్నారు. రేవంత్ రెడ్డి మంత్రులకు,పార్టీ నేతలకు అంత తేలిగ్గా దర్శనమివ్వరనే ప్రచారం బయట ఉంది.కానీ కొంత మంది ఎమ్మెల్యేలు నిత్యం ఆయన వెనకే ఉండటం గమనార్హం.వీరిలో కొంతమంది కొత్తగా ఎన్నికయిన ఎమ్మెల్యేలు. ఇలాంటివారందరిని సీఎం రేవంత్ ఎందుకు వెనకనే ఉంచుకుంటున్నారనే అనుమానాలు జనంలో ఉన్నాయి.దీనికి కారణం కరుడుగట్టిన కాంగ్రెస్ వాదులైతే రేపొద్దున పార్టీ లైన్ దాటి తమకు బలంగా మద్దతు ఇవ్వరనే విషయం పసిగట్టిన రేవంత్ పార్టీలు మారే నైజం ఉన్నవారైతే రేపొద్దున తనకు బలం నిరూపించుకునే సందర్భంలో వారు తేలిగ్గా తమ వైపు ఉంటారనే నమ్మకంతోనే కొందరు ప్రజాప్రతినిధులను వెనకనే ఉంచుకుంటున్నారని అంటున్నారు.గడిచిన ఎన్నికల సమయంలో కూడా రేవంత్ రెడ్డి కొందరు ప్రజాప్రతినిధులకు పార్టీ పరంగా అందే సాయం కన్నా తను స్వయంగా మరింత ఆర్థిక అవసరాలను కొంతమంది పార్టీ అభ్యర్థులకు ఇచ్చినట్లుగా ప్రచారం ఉంది.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు సరిపడా ఆర్థిక వనరులను సమకూర్చడంలో రేవంత్ సక్సెస్ అయిన నేతగా పేరుంది.వచ్చే ఎన్నికలనాటికి పార్టీ తరపున కన్నా వ్యక్తిగతంగా తనకు దగ్గరగా ఉండే నేతలకే మెజార్టీ టికెట్లు దక్కేలా చేసుకోవడంతోపాటు వారికి ఎన్నికల బరిలో నిలవడానికి సరిపడా ఆర్థిక వనరులను సమకూర్చడం అనే వ్యూహం రేవంత్‌లో ఉందంటారు.ఇది అసలు కాంగ్రెస్ కాదని..తెలుగుదేశం కాంగ్రెస్ పార్టీ అనే విమర్శలున్నాయి. వలసవాద పార్టీ నాయకులదే ప్రస్తుతం హవా నడుస్తోందని దీన్ని రేవంత్ ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు ఆ పార్టీ సీనియర్ల నుంచి ఉంది.అయితే ఇందులో మంచి ఉందా? చెడు ఉందా? అనేది రేవంత్ దృష్టిలో అప్రస్తుతం అంటారు. ఆయనకు కావాల్సిందల్లా ప్రతిపక్ష బీఆర్ఎస్‌ని వచ్చే ఎన్నికల్లో పూర్తిగా దెబ్బతీయడమే.ఇందుకోసం రాజకీయమే చేస్తారు.ఆ రాజకీయంలో ఎవరు మద్దతు కావాలో? ఎవరితో ప్రయోజనమో వారికే ప్రాధాన్యత ఉంటుంది.అయితే రేవంత్ ఆడుతున్న ఆటలో వైరుధ్యం ఎక్కడ అంటే..అసలు కాంగ్రెస్ వాదులు..కొత్తగా వచ్చిన నేతలు.తరతరాలుగా హస్తంలో ఉన్నవారికి ఫిరాయింపులు అంతగా రుచించవు.కానీ ఫిరాయింపులే మెట్లుగా చేసుకున్నవారికి అదేం పెద్ద విషయమేమీ కాదు.ఇప్పుడు రేవంత్ ఆడుతున్న ఆటలో లక్ష్యం ఒక్కటే బీఆర్ఎస్‌ని ఔట్ చేయడం..దానికోసం ఎలాంటి రాజకీయమైనా చేయడానికి రేవంత్ ముందుంటారు. ఎందుకంటే ఆయన ధర్మసత్రాన్ని నడపడం లేదు..రాజకీయాలు చేస్తున్నారు కాబట్టి పీఠమే సర్వస్వం అనుకునే రాజకీయంలో నీతినియమాలకు తావు లేదు. ఇందులో తప్పొప్పాల సంగతి, నైతికత అనైతిక సంగతి తర్వాత.ఇదే వ్యూహం మీదనే ఇప్పుడు తెలంగాణలో తాజా పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలన్నా..చంద్రబాబుతో అంటకాగినా..ఓ వర్గం మీడియాల ముందు మోకరిల్లినా అంతా రాజకీయం కోసమే.ఇదే అర్థం అయితే రేవంత్ ఆడుతున్న గేమ్‌లో మిగులుతారు..లేదంటే ఎలిమినేట్ అవుతారు.మరి ఇప్పుడు సింగరేణి బొగ్గు స్కాంలు..ఫోన్‌ట్యాపింగ్ సిట్‌లు అన్నీ ఆ రాజకీయంలో భాగమే అని జనం అనుకుంటుంటే ఔననేవారుంటారు..కాదు అనేవారుంటారు.బొగ్గు మరకలు అంటినా..పార్టీ హస్తవ్యస్తమైనా రేవంత్‌కి డోంట్ కేర్..ఎందుకంటే ఆయన కాంగ్రెస్ వాదికాదు కాబట్టి.ఆయనకు రాజకీయమే కావాలి.ఆ రాజకీయంలో కేసీఆర్ అనే పేరు ఎట్లయిన కనుమరుగు కావాలి. మిగతా అంతా అనవసరం. అదే రేవంత్ అసలు సిసలు రాజకీయం.మరి రేవంత్ ఆడుతున్నరాజకీయం పండుతుందా? వికటిస్తుందా? అనేది తేలాలంటే ఎన్నికలవరకు ఆగాల్సిందే.

..........................

మానసాని కృష్ణా రెడ్డి
9618616110

# చేనేత కార్మికులకు రుణమాఫీ చెక్కుల పంపిణీ

**- హర్షం వ్యక్తం చేసిన జిల్లా పద్మశాలి కమిటీ**

**వాస్తవం : భూపాలపల్లి**

భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న 140 మంది చేనేత కార్మికులకు రూ.79 లక్షల రుణమాఫీ మంజూరు కావడం ఎంతో ఆనందకరమని భూపాలపల్లి పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి భీమనాదుని సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం భూపాలపల్లి పట్టణంలోని భారత్ ఫంక్షన్ హాల్‌లో భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చేనేత-జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా చేనేత కార్మికులు రుణమాఫీ చెక్కులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అనంతరం చేనేత కార్మికులకు రుణమాఫీ చేసిన సందర్భంగా జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్ ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావుకి చేనేత వస్త్రాలతో ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చేనేత కార్మికులకు రూ.30 కోట్ల రుణమాఫీ చేసి చేనేత కుటుంబాలకు గొప్ప చేయూతనిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చేనేత-జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుకు, కార్యక్రమానికి విశేషంగా కృషి చేసిన పద్మశాలి సంఘం రాష్ట్ర



అధ్యక్షులు కామర్థపు మురళికి తెలంగాణ రాష్ట్ర చేనేత కార్మికుల తరపున, జయశంకర్ భూపాలపల్లి జిల్లా పద్మశాలి కులస్థుల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే కాలంలో కూడా చేనేత కార్మికులను ఆదుకునే మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేసి, తెలంగాణా రాష్ట్రంలో చేనేత వృత్తిని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు షేర్ కుమార స్వామి, గుండా వీరస్వామి, చేనేత కార్మికులు మహేష్, ఓదెలు, మాచర్ల శ్రీనివాస్, మాచర్ల మమత, విజయలక్ష్మి, నిమ్మల ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకోవడం అందరి బాధ్యత

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

**జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం**

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

ఓటు హక్కు వినియోగించుకోవడం అందరి బాధ్యత అని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. మై ఇండియా .. మై ఓట్ అనే థీమ్ తో 16వ జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వివిధ శాఖల ఉద్యోగులు భారతదేశ పౌరులమయిన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మనదేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామనీ, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతీ ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందు మూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నామఅని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మాట్లాడారు. జిల్లాలో ఇటీవల గ్రామపంచాయతి ఎన్నికలు అందరి సహకారంతో ప్రశాంతంగా, విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఓటర్ నమోదు, ఎథికల్ ఓటింగ్ పై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తామని వివరించారు. 18 ఏండ్ల వయసు వచ్చిన వారు అందరు ఓటు వేయవచ్చుని, నిర్ణీత వయసు వచ్చిన వారు అన్ని ఎన్నికల్లో పోటి చేసే హక్కు ఉందని తెలిపారు. ఓటు హక్కు నమోదు అనేది నిరంతర ప్రక్రియ అని, దీనికి ఎంతో మంది అధికారులు సేవలు అందిస్తారని పేర్కొన్నారు.




**సీనియర్, నూతన ఓటర్లకు సన్మానం**

ఎక్కువ సార్లు ఓటు హక్కు వినియోగించుకున్న సీనియర్ ఓటర్లు, నూతనంగా ఓటు హక్కు వచ్చిన యువ ఓటర్లను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్‌లు శాలువాతో సన్మానించారు. అలాగే నూతన ఎపిక్ కార్డులు అందజేసి, అభినందించారు. ఈ కార్యక్రమాల్లో సిరిసిల్ల, వేములవాడ ఆర్ డి ఒలు వెంకటేశ్వర్లు, రాధాబాయి, సీపీఓ శ్రీనివాసాచారి, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.




**మూడో వార్డులో**

# నీటి సమస్య తీర్చుతున్న పులుగు గోపి

**వాస్తవం : అందోల్:**

ఎండాకాలంలో తీవ్రమైన నీటి ఎద్దడి ఉందని తెలుసుకున్న మూడోవాడు బిజెపి అభ్యర్థి పులుగు గోపాలరావు వార్డు ప్రజల కోరిక మేరకు మూడో వార్డులో రెండు బోర్లు వేశారు. ఇంకా ప్రజలు కోరితే ఏక్కడ నీటి ఎద్దడి ఉంటుందో అక్కడ బోర్లు వేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ ఇప్పటిదాకా ఒక లెక్క ఇప్పటినుండి ఒక లెక్క అని తెలిపారు, ఈ వాడును అసలు ఎవరు పట్టించుకోలేదని గతంలో గెలిచిన నాయకులు అసలు వాడును పట్టించుకోలేదని తెలిపారు. ఇక్కడ తిరుగుతే ఎన్నో సమస్యలు తమ దృష్టికి తీసుకు వస్తున్నారని వాటన్నిటిని



గెలవగానే పరిష్కరిస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం వాడు లోని ఫారూఖ్ ఇంటి వద్ద ఒక బోరు, వుడెన్ కాడి మల్లయ్య ఇంటి వద్ద ఇంకో బోర్ వేసామని తెలిపారు, వాడు ప్రజలు ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తక్షణమే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఆయన వెంట మూడో వార్డు యువకులు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నియంత్రణకు సమన్వయంతో కృషి

**జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**వాస్తవం: సిరిసిల్ల:** జిల్లాలో డ్రగ్స్ , మాదక ద్రవ్యాల నియంత్రణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై జిల్లాఅదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్ డి పిఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం వంటి పలు అంశాలపై చర్చించారు. అనంతరం అదనపు జిల్లా కలెక్టర్



గడ్డం నగేష్ మాట్లాడుతూ...మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈసమావేశంలో వేములవాడ ఆర్ డిఓ రాధాభాయ్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ రజిత, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, ఫుడ్ ఇన్ స్పెక్టర్ అనూష, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటించడం వాహనదారుల బాధ్యత

## రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమే

### ప్రభుత్వ విప్ఆది శ్రీనివాస్

### చిన్న చిన్న పొరపాట్లతో పెద్ద ప్రమాదాలు

### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**వాస్తవం : వేములవాడ**

ట్రాఫిక్ రూల్స్ పాటించడం వాహనదారుల సామాజిక బాధ్యత అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలో అరైవ్.. అలైవ్.. అలెర్ట్, రన్ ఫర్ రోడ్ సేఫ్టీ 2 కెవాకథాన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లాఎస్పీ మహేష్ బి గితేహాజరయ్యారు. ఈ సందర్భంగా 2 కె వాకథాన్‌ను ప్రభుత్వ విప్, చొప్పదండి ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ జెండా ప్రారంభించారు. వేములవాడ పట్టణంలోని చెక్కపల్లి చౌరస్తా నుంచి కోర్ట్ కాంప్లెక్స్ వద్ద ఉన్న మైదానం వరకు ముఖ్య అతిథులు, అధికారులు, ప్రజలు, విద్యార్థులు ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రమాదాలు నివారణకు ఆలోచన వచ్చిన వెంటనే వివిధ చర్యలను ఆచరణలో పెట్టిందని వెల్లడించారు. రోడ్డు పైకే వచ్చే ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, దీంతో మీకు.. అలాగే రోడ్డుపై ప్రయాణించే మిగితా వాహనదారులు, రోడ్డు వెంట వెళ్ళే వారి రక్షణకు ఎంతో మేలు చేకూరుతుందని వివరించారు. మనిషి ప్రాణం చాలా విలువైనదని పేర్కొన్నారు. ఒక రోడ్డు ప్రమాదంలో కుటుంబ పెద్ద మరణిస్తే బాదిత కుటుంబం జీవితాంతం బాధపడాల్సి వస్తుందని, ఆ ఇబ్బందులు వర్ణనాతీతమని తెలిపారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ పెట్టుకోవాలని, కార్లలో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ మంది ద్విచక్ర వాహనదారులే ఇబ్బంది పడుతున్నారని, వారితో కచ్చితంగా హెల్మెట్ ధరింపజేయాలని, ప్రమాదాల బారి నుంచి రక్షించాలనే సద్దుదేశంతో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ చేపట్టిన నో హెల్మెట్ ..నో పెట్రోల్ కార్యక్రమాన్ని అభినందించారు. పెట్రోల్ బంకు యజమానులు సామాజిక బాధ్యతగా హెల్మెట్ లేకుండా వచ్చే వారికి పెట్రోల్ పోయవద్దని పిలుపునిచ్చారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని, ఒక వేళ తాగితే వాహనాలపై ప్రయాణాలు చేయవద్దని సూచించారు.రాష్ట్రంలో చిన్న చిన్న కారణాలతో ఎంతో మంది రోడ్డు ప్రమాదాల్లో విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘన, హెల్మెట్ లేకుండా ప్రయత్నం చేయడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించాలని, వాటితో కలిగే ఇబ్బందుల పై అవగాహన కల్పించాలని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ఒక యుద్ధంలా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం ప్రపంచంలో గత ఏడాది 12 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారని, దేశంలో గత ఏడాది లక్షా 70 వేల. మంది చనిపోయారని గుర్తు చేసారు. ట్రాఫిక్ రూల్స్, రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఎవరు రోడ్డు ప్రమాదాల్లో బాధితులు కావద్దని స్పష్టం చేశారు.







రోడ్డుపైకి వచ్చే ప్రతి వాహనదారుడు నో ఓవర్ స్పీడ్ , నో డ్రంక్ అండ్ డ్రైవ్, నో హెల్మెట్.. నో డ్రైవ్, నో ఫోన్.. నో డ్రైవ్.. నో ఓవర్ లోడు పాటించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ట్రాఫిక్ రూల్స్ మీ కోసం.. మీ కుటుంబం కోసం పాటించాలని పిలుపునిచ్చారు. ఎక్కువ రోడ్డు ప్రమాదాల్లో ఇబ్బంది పడేది ద్విచక్ర వాహన దారులేనని తెలిపారు. వారి సంరక్షణ కోసం నో హెల్మెట్ .. నో పెట్రోల్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని వివరించారు. ఈ నెల మొత్తం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను నిర్వహిస్తున్నామని, ఇప్పటికే మండేపల్లి డ్రైవింగ్ స్కూల్ ఆవరణలో, వేములవాడలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించమని గుర్తు చేసారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, ఆర్ అండ్ బి, పీఆర్ శాఖలతో రోడ్ సేఫ్టీ మీటింగ్‌లు పెడుతున్నామని, బ్లాక్ స్పాట్స్ గుర్తిస్తూ ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రోడ్ సేఫ్టీ అంటే లైఫ్ సేఫ్టీ అని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించా లని సూచించారు. రోడ్డు ప్రమాదాలు ముఖ్యంగా ఓవర్ స్పీడ్, డ్రంక్ అండ్ డ్రైవ్ అవుతున్నాయని వివరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ పెట్టుకోకపోవడంతో తలకు దెబ్బ తగిలి బ్రెయిన్ డ్యామేజ్ అవుతుందని పేర్కొన్నారు. మైనర్లు వాహనాలు నడపవద్దని, ట్రిబుల్ రైడింగ్ చేయవద్దని, రాంగ్ రూట్ లో డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. మీ భద్రత.. మీ బాధ్యత అందరి రక్షణ అని తెలిపారు.ప్రతి ఏడాది మన దేశంలో బోర్డర్ లో సైనికుల కంటే ఎక్కువ మంది చనిపోతున్నారని వేములవాడ ఏఎస్పీ ఐపీఎస్ రుత్విక్ సాయి తెలిపారు. ఇటీవల రోడ్డు ప్రమాదల్లో గురైన వాహనాలను ప్రదర్శనగా పెట్టారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, జిల్లా అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, జిల్లా రవాణా శాఖా అధికారి లక్ష్మన్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని జిల్లా సంక్షేమ శాఖ ఆద్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఫ్లెక్సిపై బాలికలను ఉద్దేశించి స్కై ఇస్ ద లిమిట్ అని రాశారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ విద్యాలయాల్లో వ్యాస రచన, డ్రాయింగ్, స్పీచ్ ఇతర పోటీలు నిర్వహించగా, విద్యార్థులు గీసిన చిత్రాలను పరిశీలించి.. అభినందించారు. విజేతలకు




ఇంచార్జి కలెక్టర్ చేతుల మీదుగా డిక్షనరీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. బాలికలు... బాలుర మధ్యలో ఉన్న జనాభా సంఖ్య అంతరం తగ్గాలని పేర్కొన్నారు. పలువురు మహిళలు ఉన్నత స్థానాల్లో ఉండగా వారి విజయగాథలు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వేములవాడ ఆర్ డి ఓ రాధాబాయి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, తదితరులు పాల్గొన్నారు.



# బాలికల సాధికారతే దేశాభివృద్ధికి పునాది

**సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావ**

**వాస్తవం: సిరిసిల్ల**





బాలికల హక్కుల పరిరక్షణ, సమానత్వం, సాధికారతే దేశాభివృద్ధికి పునాది అని సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు అన్నారు. జిల్లా న్యాయ సేవాధికర సంస్థ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నీరజ ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి, కార్యదర్శి పిలక్ష్మణాచారిల సమన్వయంతో శనివారం జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల మండలంలోని పెద్దూరులో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. బాలికల విద్య ప్రాముఖ్యత, బాల్యవివాహాల నివారణ, పోషణ, ఆరోగ్య సంరక్షణ అంశాలపై అవగాహన కల్పించారు. బాలికలు చదువుతో, ఆత్మవిశ్వాసంతో ఎదిగితే కుటుంబం, సమాజం, దేశం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. బాలికలను గౌరవించే, రక్షించే, ప్రోత్సహించే వాతావరణాన్ని కల్పించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కాసర్ల పావని, లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్, న్యాయవాదులు ఆడెపు వేణు, గుర్రం ఆంజనేయులు, పారా లీగల్ వాలంటీర్ విక్రమ్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**



**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధమని, ఓటు హక్కును వినియోగించుకోవడం మన అందరి బాధ్యత అని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అధికారులు, సిబ్బందితో కలసి ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ దేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, ప్రతి ఎన్నికలలో తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని సూచించారు. ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా రాజ్యాంగ స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య, సిఐలు రవి, నాగేశ్వరరావు, ఆర్ఐలు మధుకర్, యాదగిరి, ఎస్ఐలు, పోలీస్ కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలు సాధించిన

# గాయత్రి డిగ్రీ అండ్ పిజీ కళాశాల విద్యార్థులు

**వాస్తవం: పెద్దపల్లి ఆర్ సీ**




శాతవాహన యూనివర్సిటి కరీంనగర్ వారు నిర్వహించిన మెగా జాబ్ మేళాలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలకు చెందిన విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. శాతవాహన యూనివర్సిటీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ జాబ్ మేళాలో గాయత్రి డిగ్రీ అండ్ పిజీ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు పి. ఆశ్రిత ప్రసన్న (బీఎస్సీ ఎం ఎస్ టి డి ఎస్) థర్డ్ ఇయర్, కాసర్ల శ్రీజ (బీఎస్సీ ఎం ఎస్ టి డి ఎస్) థర్డ్ ఇయర్, ఎం డి తాజ్ బాబా బీకాం( సి ఏ) థర్డ్ ఇయర్ హెచ్ వన్ హెచ్ ఆర్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ కంపెనీలో అన్ని రౌండ్లలో తమ ప్రతిభను చాటి ఉద్యోగాలు సాధించడం జరిగింది. ఉద్యోగాలు సాధించిన విద్యా ర్థులకు హెచ్ఆర్లు నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ ప్రిన్సిపల్ జె రవీందర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రతిభ చూపిన విద్యార్థులకు జిల్లా ఇంచార్జి కలెక్టర్ అభినందన



**వాస్తవం: సిరిసిల్ల**

సైన్స్ ఫెయిర్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. హైదరాబాద్‌లో ఈ నెల 19 నుంచి 23 వరకు సౌత్ ఇండియా లెవెల్ సైన్స్ ఫెయిర్‌లో రాజన్న సిరిసిల్లజిల్లా నుంచి పాల్గొన్న ప్రాజెక్టు లలో జడ్పీ ఉన్నత పాఠశాల ఇల్లంతకుంట పాఠశాల విద్యార్థినిలు రేష్మ, సహస్ర, గైడ్ టీచర్ మహేష్ చంద్ర ఆధ్వర్యంలో సౌత్ ఇండియా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించారు. జడ్పీ ఉన్నత పాఠశాల దమ్మన్న పేట విద్యార్థిని నందిని గైడ్ టీచర్ సంపత్ తెలంగాణ స్థాయిలో మొదటి స్థానం, టీచర్ ప్రదర్శనలో చందుర్తికి చెందిన కాపిల్ల నరేష్ తెలంగాణ స్థాయిలో తృతీయ స్థానం, కర్ణాటక రినోవబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ లిమి టెడ్ వారి ప్రత్యేక అవార్డు రాచర్ల బొప్పాపూర్ విద్యార్థి శ్రవణ్ తేజ గైడ్ టీచర్ భాస్కర్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులు, గైడ్ టీచర్లు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లాఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్‌ను శనివారం కలిసారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. వివిధ ప్రాజెక్టులు రూపొందించి ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను ఇస్రోకు తీసుకువెళ్లేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య, అధికారులు, తదితరులు ఉన్నారు.

## ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న మడ్డి హరీష్ గౌడ్

**వాస్తవం:రామగుండం రూరల్**



పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి గ్రామం గ్రామానికి చెందిన మడ్డి హరీష్ గౌడ్ అప్పుల బాధతో ఆత్మ హత్య చేసుకున్నారు. అతనికి ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారు. వారి కుటుంబ సభ్యులు భార్య లావణ్య తెలిపిన వివరాల ప్రకారం గత కొద్ది సంవత్సరాలుగా సొంతంగా వ్యా పారం చేస్తున్నారని, దీనిలో భాగంగానే వ్యాపారంలో కొంత మేరకు నష్టాలు రావడంతో కొంతమంది వద్ద అప్పులు తెచ్చి వ్యాపారం చేశారన్నారు. అయితే అనుకున్న విధంగా వ్యాపారం కొనసాగకపోవడంతో అప్పులు ఇచ్చినవారు అడగడంతో డబ్బులు అందక అప్పులు కట్టక మనస్థాపం చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. భార్య లావణ్య తెలిపిన వివరాల ప్రకారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు అంతర్గాం ఎస్సై బోగే వెంకటస్వామి తెలిపారు.

## ఎల్ఓసీ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**వాస్తవం : లక్ష్మణ్‌చందా:**

లక్ష్మణ్ చందా మండల కేంద్రానికి చెందిన కేశవదేవర వెంకట రమణ అనారోగ్య కారణంగా హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స పొందుతున్నారు. ఈ నిమిత్తం రూ. 2 లక్షలరూపాయల చెక్కును లబ్దిదారు కుటుంబ సభ్యులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అందజేశారు.

## ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా కోరికంటి హరికిషన్



**వాస్తవం:పెద్దపల్లి ఆర్ సీ:** ఉప సర్పంచ్ ఫోరం పెద్దపల్లి జి ల్లా ఉపాధ్యక్షుడిగా జూలపల్లి మండలం బాలరాజుపల్లి గ్రామ ఉప సర్పంచ్ కోరుకంటి హరికిషన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యా రు. కోరుకంటి హరికిషన్ మాట్లాడుతూ తనకు జిల్లా కార్య వర్గంలో అవకాశం కల్పించినందుకు కోరుకంటి హరికిషన్ ఫోరం నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపసర్పంచ్ల సమస్యల పరిష్కారానికి సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# ఉత్తమ గ్రామ పంచాయతీగా అభివృద్ధి చేస్తా

### గ్రామ ప్రజలు సహకరించాలి

**వాస్తవం : మరిపెడ**

గుండెపుడి గ్రామాన్ని ఉత్తమ గ్రామపంచాయతీ గా అభివృద్ధి చేస్తానని గ్రామ సర్పంచ్ లకావత్ రవికుమార్ అన్నారు. శనివారం గ్రామ కార్యదర్శి గంధం కృష్ణ ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. ఈ సమావేశంలో పారిశుద్ధ్యం పనులు, ఉపాధి హామీ పనులు, పది వార్డుల లో డ్రైనేజీ, విద్యుత్, సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయని అలాగే ఊరి ప్రక్కనే ఉన్న పాఠశాలలో విద్యార్థులు పాఠశాలకు వెళ్లడానికి దారి లేదని డ్రైనేజీ పనులతో పాటు వివిధ పనులు చేయడానికి గ్రామ సభలో తీర్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ లకావత రవికుమార్ మాట్లాడుతూ ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు మనమంతా కలిసి గ్రామ అభివృద్ధి కోసం పని చేయాలని గ్రామ ప్రజలు రాజకీయ నాయకులు పార్టీలకతీతంగా సహకరించాలని కోరారు. రానున్న రోజు ఐదు సంవత్సరాల్లో గుండెపుడి గ్రామపంచాయతీని ఉత్తమ గ్రామపంచాయతీగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత,ఉప సర్పంచ్ గద్దం ఉపేందర్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు బోడపట్ల సుధాకర్ గాయం జగదీశ్వర్ రెడ్డి పాపిరెడ్డి, సిపిఎం నాయకులు కందాల రమేష్, బోడపట్ల రాజశేఖర్, గంధసిరి మహేష్, బిజెపి నాయకులు బింగి రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా అమలు చేయాలని సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం, ఆధ్వర్యంలో గ్రామసభలో సర్పంచ్‌కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం గ్రామ కార్యదర్శి బోడపట్ల రాజశేఖర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, 2005 సంవత్సరంలో గ్రామీణ పేదలకు పని లేని రోజుల్లో 100 రోజుల పని కల్పించుటకు ఆనాడు యూపీఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని తీసుకొచ్చింది ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయుటకు 2025 శీతాకాల పార్లమెంట్ సమావేశంలో ఈ చట్టాన్ని రద్దుచేసి దీని





స్థానే వికసిత భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిత మిషన్ గ్రామీణ (జి రాంజీ) నూతన స్కీమును తీసుకొచ్చింది దీనివల్ల గ్రామీణ పేదలకు తీవ్ర నష్టం కలుగు తుంది దీన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని యధావిధిగా అమలు చేయాలని మన గ్రామ పంచాయతీ ద్వారా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వా నికి పంపాలని విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు



**వాస్తవం:రామగిరి**

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో శనివారం కల్వచర్ల ఆలయాల వద్ద రామగిరి పోలీస్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి రామగిరి మహిళా ఎస్ఐ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్,రామగిరి ఎస్ ఐ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రమాదాలు నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ద్విచక్ర వాహనాదారులు హెల్మెట్,కారు నడిపే వారు సీటు బెల్ట్ తప్పనిసరిగా వాడాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని,తగు సలహాలు సూచనలు వారు సూచించారు. ఈ కార్యక్రమశీ విజయవంతం చేయడానికి కృషి చేసిన కల్వచర్ల గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామికి రామగిరి ఎస్ ఐ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,కల్వచర్ల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# లారీలకు అడ్డాగా ఉమ్మడి మండల ప్రయాణ ప్రాంగణం

### దీనికి ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యమా?

**వాస్తవం : రామగుండం రూరల్**



పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం రామగుండం పట్టణం ఏ పవర్ హౌస్ వద్ద ఉన్నటువంటి ఉమ్మడి మండల కేంద్రం ప్రయాణ ప్రాంగణం గత కొద్ది సంవత్సరాలుగాప్రయాణికులకు వినియోగంలో లేకుండా నిరుపయోగంగా మారింది. గతంలో ఉమ్మడి మండల కేంద్రంలో ఒక చిన్న ప్రయాణ ప్రాంగణం ఏర్పాటు చేయడం జరిగిందని, గత కొద్ది సంవత్సరాల క్రితం దానికి పక్కనే పెద్ద ప్రయాణ ప్రాంగణం నిర్మించడం జరిగింది. అలాగే గతంలో బస్సులు వెళ్ల దానికి దారి లేకపోవడంతో మళ్లీ నూతన దారిని వేయడం జరిగింది. అ దారి నుండి వెళ్లే అటువంటి గోదావరిఖని డిపో నుండి ధర్మారం, వెల్గటూర్, గోలివాడ, ముర్ ముర్ బస్సులు నిత్యం వెళ్ల డం జరుగుతుంది. ఈ బస్సులలో ఉమ్మడి మండల కేంద్రమైన చుట్టుపక్కల ఉన్నటువంటి సుమారు 30 గ్రామాల ప్రజలు ఆ ప్రయాణ ప్రాంగణం వద్ద బస్సు కోసం నిరీక్షణ చేయడం జరుగుతుంది. ప్రస్తుతం గత కొద్ది సంవత్సరాల నుండి ఉమ్మడి మండల కేంద్రమైన ప్రయాణ ప్రాంగణం అనేది ప్రయాణికులకు ఉపయోగపడకుండా లారీలకు, భిక్షాటన వారికి, దినసరి కూలీ పని చేయడానికి వలస వచ్చిన వారికి ఉమ్మడి మండల కేంద్రమైన ప్రయాణ ప్రాంగణం అనేది అడ్డాగా మారి ప్రయాణికులు రోడ్లపై, చెట్ల కింద బస్సు కోసం నిలపడవలసి వస్తుందని అలాగే ఆర్టీసీ బస్సు డ్రైవర్స్ ఆ బస్ స్టాప్ వద్ద బస్సులు ఆపడం లేదని, ఈ విషయంపై ఆర్టీసీ డ్రైవర్స్, ఆర్టీసీ సిబ్బంది లక్ష్యం వయిస్తున్నారని ప్రయాణీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ, సంబంధిత ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకొని ప్రయాణ ప్రాంగణం వద్ద బస్సులు ఆగేవిధంగా ఉమ్మడి మండల కేంద్రమైన ప్రయాణ ప్రాంగణంలో ప్రయాణికులు బస్సు వచ్చే వరకు ప్రయాణ ప్రాంగణంలో కూర్చునే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు. అలాగే తాగటానికి నీరు, మరుగుదొడ్ల సౌకర్యం, అత్యవసరమైనటువంటి మలవిసర్జన చేయడానికి నిత్యం నీటి సదుపాయం కల్పించాలని, ప్రయాణ ప్రాంగణం వద్ద ఆర్టీసీ కంట్రోలర్ ను ఏర్పాటు చేయాలని ఈ సమస్యలన్నింటిపై ప్రత్యేక చొరవ తీసుకొని తక్షణమే ఈ సమస్యను పరిష్కారం చేయాలని సంబంధిత ఆర్టీసీ అధికారులకు, ప్రభుత్వ అధికారులను ప్రయాణీకులు కోరుతున్నారు.



# రాష్ట్ర గోపాలమిత్ర అధ్యక్షుడిగా సింగం రాజు ఎన్నిక



**వాస్తవం:గజ్వేల్ ఆర్ సి :**

తెలంగాణ రాష్ట్ర గోపాలమిత్ర అధ్యక్షుడిగా సింగం రాజు యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు గోపాలమిత్ర అధ్యక్షుడు సింగం రాజు మాట్లాడుతూ.. గోపాలమిత్ర సభ్యులను కాంగ్రెస్ గవర్నమెంట్ రెగ్యులరైజ్ చేయాలని ఇంతకు ముందు ఒక లక్ష రూపాయలు ఇన్సూరెన్స్ ఉంది. దానిని ఐదు లక్షల వరకు పెంచాలని వారు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి జి మల్లేష్ యాదవ్ గౌరవ అధ్యక్షులు శ్రీరాములు, మరియు చెరుకు శ్రీనివాస్ ఉపాధ్యక్షులు వెంకన్న, బొడ్డు కృష్ణ, రాఘవరెడ్డి, సిద్దిపేట గోపాలమిత్ర జిల్లా సభ్యులు ఉప కార్యదర్శి గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మానవ మనుగడకు మొక్కలే ఆధారం



**వాస్తవం : దౌల్తాబాద్:**

మానవ మనిగడకు మొక్కలు అత్యంత అవసరమని సర్పంచ్ పంజ స్వామి అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండలం గాజులపల్లి అంగన్వాడి కేంద్రంలో ఈసీసీ డే మన ఊరు మన అంగన్వాడీ కిచెన్ గార్డెన్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్వాసకు అవసరమైన ఆక్సిజన్‌ను అందించడంతోపాటు వాతావరణ సమతుల్యతను కాపాడడంలో మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. వృక్ష సంపద తగ్గిపోవడంతో పర్యావరణ అసమతుల్యత ఏర్పడుతోందని తెలిపారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సరోజన, ఉపసర్పంచ్ ప్రేమ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి హంసకేతన్, నాయకులు అంజి, కనక రెడ్డి, రాజు, పవన్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

# బాలికలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఉన్నత స్థాయిలో నిలవాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వాస్తవం:మంచిర్యాల**

బాలికలు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని,అందరికీ ఆదర్శంగా నిలువాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా స్త్రీ, శిశు, వయోవృద్ధులు,దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్, జిల్లా సంక్షేమశాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శంకర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలికలు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. బాలికలను రక్షిద్దాం - బాలికలను చదివిద్దాం కార్యక్రమంలో భాగంగా బాలికల సంరక్షణ కొరకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని,బాలికలకు అవకాశం ఇస్తే అన్ని రంగాలలో అద్భుతంగా ఆకాశాన్ని అందుకుంటారని అన్నారు. భ్రూణహత్యల నివారణ, బాల్య వివాహాల నియంత్రణ చర్యల ద్వారా బాలికలను రక్షించుకొని అణిచివేతకు గురి కాకుండా ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుందని, బాలికలకు జీవించే హక్కు,రక్షణ హక్కు,అభివృద్ధి హక్కు, భాగస్వామ్య హక్కు లాంటి ఎన్నో హక్కులను కల్పించడం జరిగిందని తెలిపారు.బాలికల రక్షణ కొరకు అన్ని శాఖల సమన్వయంతో ముందుకు వెళ్ళాలని తెలిపారు.బేటి బచాబో-బేటి పడావో ద్వారా భ్రూణహత్యలను నియంత్రించి ఆడపిల్లల లింగ నిష్పత్తిని పెంచడం జరిగిందని, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ద్వారా తెలంగాణలో బాలిక విద్యను ప్రోత్సహించడంతో పాటు పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా క్యాంటీన్లు, వివిధ వ్యాపారాలలో మహిళ భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు. బెల్లంపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ బాలికలు సమాజంలో జరుగుతున్న ప్రతి అంశాన్ని తెలుసుకోవాలని, ప్రతి విషయంలో నైపుణ్యం పెంపొందించుకొని ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని తెలిపారు.అనంతరం జాతీయ బాలిక దినోత్సవం సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు.బేటి బచావో- భేటీ పడావో ప్రతిజ్ఞ చేశారు. చదువుతో పాటు క్రీడలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన బాలికలకు జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## భక్తిశ్రద్ధలతో రంగనాథ స్వామి కళ్యాణం

**పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహా**



**వాస్తవం : అందోల్**

అందోల్ పట్టణంలోని ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన భూనీళా సమేత శ్రీ గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణోత్సవంలో రాష్ట్ర వైద్య,ఆరోగ్య కుటుంబ సంక్షేమ,సైన్స్ టెక్నాలజీ  శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సామాన్య భక్తులతో కలిసి కళ్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు.అనంతరం శ్రీ రంగనాథ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వాతావరణం భక్తులతో కిటకిటలాడుతూ ఆధ్యాత్మిక శోభతో వెల్లివిరిసింది.ఈ కార్యక్రమంలో మార్కెఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి,సురేందర్ గౌడ్,ఎస్. కృష్ణారెడ్డి,చిట్టిబాబు,రామకృష్ణ,ప్రవీణ్,మున్నూరు కిషన్, ప్రదీప్ గౌడ్,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## అందోల్‌లో అడిషనల్ డి ఆర్ డి ఏ బాలరాజు పర్యటన

**ఎన్ఆర్ఇజిఎస్ పనుల తనిఖీ**



**వాస్తవం : ఆందోల్**

రంగారెడ్డి అడిషనల్ డి ఆర్ డి ఏ బాలరాజు శనివారం నాడు అందోల్ మండలం లోని పోతిరెడ్డి పల్లి,సంగుపేట గ్రామపంచాయతీలలో పర్యటించి నర్సరీ,ఎన్ఆర్ఈజీఎస్ పనులను తనిఖీచేశారు,,మండల పరి షత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు,ఉపా ధిహామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి ఇందిరమ్మ ఇల్లు,ఉపాధి హామీ పనుల నిర్వహణ గురించి తెలియచేశారు.ఈ సమావేశంలో ఎంపీడీవో రాజేష్ ఎంపీ ఓ రవీందర్ రెడ్డి,ఏపీఓ అర్చన,ఈసీ ఉదయ్,పంచాయతీ కార్యదర్శులు ఇతరఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు హెల్మెట్,సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి

**గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రాసేనా రెడ్డి**

**అరైవ్ -అలైవ్, రోడ్డు భద్రతా ట్రాఫిక్ రూల్స్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు**

**వాస్తవం : గోదావరిఖని ఆర్సీ**



జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు,అరైవ్-అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో గుడ్ మార్నింగ్ స్కూల్‌లో పిల్లలకు రోడ్ భద్రత,ట్రాఫిక్ రూల్స్,మైనర్ డ్రైవింగ్,త్రిబుల్ రైడింగ్,ర్యాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ పై,మద్యం సేవించి వాహనాలను నడపడం వల్ల కలుగు ప్రమాదాలపై, పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.సీఐ మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలన్నారు. వాహనాలు నడిపే సమయంలో తల్లిదండ్రులు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించేలా చేయడం పిల్లల బాధ్యత అని గుర్తుచేశారు. రోడ్డు భద్రతా నియమాల ప్రాధాన్యతను వివరించారు.వాహనం నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ మాట్లాడకూడదని,అధిక వేగంతో వాహనం నడపకూడదని, మైనర్స్ వాహనాలు నడపకూడదు అని చట్టరీత్యా నేరం అని తెలిపారు. అలాగే మద్యం సేవించి వాహనం నడవడం ప్రాణాలకు ప్రమాదకరమని మీమీ కుటుంబ సభ్యులకు తెలుపాలి అని అన్నారు. రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ నిబంధనలు  క్రమంగా పాటిస్తూ గమ్యాన్ని చేరుకోవాలని తెలిపారు. మీమీ కుటుంబ సభ్యుల, మీ ఇంట్లో ఉండే వాహనాలకు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఇన్సూరెన్స్ పేపర్స్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని,లేకుంటే తప్పనిసరిగా చేపించాలని మీరు బాధ్యతగా తల్లితండ్రులకు తెలుపాలని సూచించారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, ఎస్ ఐ అనూష,స్కూల్ డైరెక్టర్ సమ్మ రెడ్డి టీచర్ లు రజిత, మమతా,చందు,బ్లూ క్లోట్స్ సిబ్బంది మహేష్,సతీష్ పాల్గొన్నారు.

## అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

**వాస్తవం : దౌల్తాబాద్**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకం అని, ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు త్యాగరాజు అన్నారు. శనివారం గాజులపల్లి ప్రాథమిక పాఠశాలలో రాజ్యాంగం,అంబేద్కర్ పాత్ర అంశంపై 4,5వ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు.వ్యాసరచన పోటీలో మొదటి విజేతగా కృష్ణ, రెండవ విజేతగా వెన్నెల ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మొదటి బహుమతిగా రూ.1000, రెండో బహుమతిగా రూ. 500 నగదు ప్రోత్సాహాన్ని గణతంత్ర దినోత్సవం రోజు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నవీన్ రెడ్డి,నర్సింలు,రజిత,జ్యోతి,రోజా తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ గడ్డపై బిజెపి జెండా ఎగరడం ఖాయం

**బిజెపి రాష్ట్ర నాయకులు దారం గురువారెడ్డి**

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**



రాబోయే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందని,మున్సిపాలిటీలోని మొత్తం 20 వార్డుల్లో బిజెపి అభ్యర్థులే ఘనవిజయం సాధిస్తారని బిజెపి సీనియర్ నాయకులు దారం గురువారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత పది సంవత్సరాల కాలంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం గజ్వేల్ నియోజకవర్గంలో అనేక అక్రమాలకు పాల్పడిందని విమర్శించారు. అభివృద్ధి పేరుతో సాగించిన అవినీతిని ప్రజలు గమనిస్తున్నారని, ఈ ఎన్నికల్లో వారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు, 420 దొంగ హామీలతో ప్రజలను వంచిస్తోందని, అమలుకు సాధ్యం కాని హామీలతో ప్రబ్బం గడుపుతున్న కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో చుక్కెదురవుతుందని,ఆ పార్టీ అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతవ్వడం ఖాయమన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో బిజెపి పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ప్రతిపక్షాలు భయపడుతున్నాయని,గజ్వేల్ గడ్డపై కచ్చితంగా బిజెపి జెండా ఎగురుతుందన్నారు. ఈ సమావేశంలో స్థానిక బిజెపి నాయకులు కుడిక్యాల రాములు పాల్గొన్నారు.

**తంగళ్లపల్లి మండల కేంద్రంలో**

# జాతీయ బాలిక దినోత్సవం



**వాస్తవం : తంగళ్ళపల్లి**

పురస్కరించుకొని శనివారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడు తూ.. దివ్యాంగులు సమాజంలో సమాన హక్కులతో గౌరవంగా జీవించాలని,ప్రభుత్వం వారి సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి భూక్య రాజు, టిజిపిఎల్ క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు శంకర్ నారాయణ, తాడూరు క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు రవీందర్ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర స్వామి,ఐఇఆర్ పి జి కళ్యాణి పాల్గొని దివ్యాంగుల విద్య,పునరావాసం,హక్కులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్ సి సిబ్బంది,ఎంఐఎస్,సిసిఓలు,చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చట్టానికి తూట్లు పొడుస్తున్న తంగళ్లపల్లి రెవెన్యూ వ్యవస్థ

**స్థానిక అవసరాల పేరుతో ఇచ్చిన ఇసుక అనుమతులు**

**ట్రాక్టర్లలో జెసిబిలతో లోడింగ్‌పై ఆరోపణలు**

**వాస్తవం : తంగళ్ళపల్లి**





రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలంలో చట్ట నిబంధనలను పక్కనపెట్టి ఇసుక తరలింపు జరుగుతోందన్న ఆరోపణలు తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. స్థానిక అవసరాల కోసం మాత్రమే ఇచ్చిన ఇసుక అనుమతులను దుర్వినియోగం చేస్తూ, ట్రాక్టర్లలో కూలీల ద్వారా ఎత్తాల్సిన ఇసుకను జెసిబి లతో లోడ్ చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్థానిక అవసరాల కోసం ఇచ్చే ఇసుక అనుమతుల్లో యంత్రాల వినియోగం నిషేధం ఉన్నప్పటికీ,ఆ నియమాలను పూర్తిగా విస్మరిస్తూ జెసిబిలతో ఇసుక లోడింగ్ జరుగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది నేరుగా చట్టానికి తూట్లు పొడిచినట్టేనని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ వ్యవహారం రెవెన్యూ అధికారుల అనుమతి లేకుండానే జరుగుతుందాలేక తెలిసే చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారాఅన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.ఒకవైపు 'స్థానిక అవసరాల కోసం మాత్రమే' అనుమతులు ఇస్తూ,మరోవైపు యంత్రాలతో ఇసుక తరలింపు జరగడం వెనుక ఎవరి పాత్ర ఉందన్నది చర్చనీయాంశంగా మారింది.అక్రమంగా జెసిబిలతో ఇసుక లోడింగ్ వల్ల వాగులు, పరిసర ప్రాంతాలు దెబ్బతింటున్నాయని, భవిష్యత్తులో తీవ్ర పర్యావరణ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఈ అక్రమాలకు పాల్పడిన వారితో పాటు, నిర్లక్ష్యం వహించిన అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పూర్తిస్థాయి విచారణ చేపట్టి, స్థానిక అవసరాల పేరుతో జరుగుతున్న అక్రమ ఇసుక తరలింపుకు తక్షణమే బ్రేక్ వేయాలని ప్రజలు కోరుతున్నారు.

**పాఠశాలలను బలోపేతం చేయడమే**

# లయన్స్ క్లబ్ లక్ష్యం



**వాస్తవం : దౌల్తాబాద్**

లయన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ స్నేహ ఆధ్వర్యంలో ఆరేపల్లి ప్రాథమిక పాఠశాలకు విద్యార్థుల ఉపయోగార్థంబ్యాండ్‌ను పంపిణీ చేయడం జరిగిందని లయన్స్ క్లబ్ అఫ్ గజ్వేల్ స్నేహ ప్రెసిడెంట్ లయన్ ఉప్పల మెట్టయ్య అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించడం ద్వారా వారి విద్యాభివృద్ధికి తోడ్పడుతున్నామని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అయిత చంద్రశేఖర్ లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ లయన్ డాక్టర్ కుమారస్వామి, జీఎంటి కో-ఆర్డినేటర్ లయన్ పరమేశ్వర చారి, జోన్ చైర్మన్ లయన్ మల్లేశం గౌడ్, లయన్ మధుసూదన్, లయన్ తాటి రాములు, మాజీ సర్పంచ్ మల్లా గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి

**క్రీడా దుస్తులను పంపిణీ చేసిన**


**మాజీ జెడ్పిటిసి నాగం కుమార్**

**వాస్తవం: చందుర్తి**





క్రీడల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని చందుర్తి మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ అన్నారు.చందుర్తి మండలం సనుగుల గ్రామంలో యువతకు టీ షర్టులు, బ్యాట్ బాల్ లను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి శనివారం నాగం కుమార్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాగం కుమార్ మాట్లాడుతూ...క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇందులో భాగంగా చందుర్తి మండల మినీ క్రీడా స్థలం ఏర్పాటుకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషి చేస్తున్నారని గుర్తు చేశారు.గ్రామానికి చెందిన వేణు క్రీడాకారులకు క్రీడాస్తులు, చిరంజీవి బ్యాట్ కిట్టు,వార్డు సభ్యులు సాయి షిల్డ్ ల ను అందజేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సనుగుల గ్రామ సర్పంచ్ బోడిగె వంటి లావణ్య -అనిల్,ఉప సర్పంచ్ స్వామి, నాయకులు ఎగోలపు శ్రీనివాస్,నాగరాజు,ఎగోలపు అంజయ్యలు, తదితరులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ చూపిన టీచర్ కాపిల్ల నరేష్‌కు సన్మానం




వాస్తవం : చందుర్తి

చందుర్తి మండల కేంద్రంలోని పీఎం శ్రీ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పనిచేస్తున్న కాపిల్ల నరేష్ దక్షిణ భారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో మూడవ స్థానం సాధించి చందుర్తి మండలానికి గర్వకారణంగా నిలిచారు. ఈనెల 19 నుండి 23 వరకు నిర్వహించిన ఈ దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనలో మొత్తం ఆరు రాష్ట్రాలు పాల్గొనగా, తెలంగాణ రాష్ట్రం తరపున కాపిల్ల నరేష్ పాల్గొని తన ప్రతిభతో మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ ఘన విజయాన్ని పురస్కరించుకొని శనివారం చందుర్తి మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి ఓరుగంటి వినయ్ కుమార్, చందుర్తి గ్రామ సర్పంచ్ పులి సత్యం, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు కాపిల్ల నరేష్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి వినయ్ కుమార్ మాట్లాడుతూ. మన చందుర్తి పాఠశాల నుంచి రాష్ట్ర స్థాయిలో ఎంపికై దక్షిణ భారత స్థాయిలో పాల్గొని మూడవ స్థానం సాధించడం ఎంతో అభినందనీయమని, ఇది మండల విద్యా రంగానికి గర్వకారణమని అన్నారు. కాపిల్ల నరేష్ తయారుచేసిన తక్కువ ఖర్చుతో కూడిన బోధనోపకరణ సామాగ్రి పిల్లలకు సులభంగా చదవడం, రాయడం, గణిత ప్రక్రియలు అర్థం చేసుకోవడంలో ఎంతో ఉపయోగపడుతోందని, అదే కారణంగా దక్షిణ భారత స్థాయిలో ఈ ఘన విజయం సాధించగలిగారని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా పాఠశాలకు, మండలానికీ మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామ సర్పంచ్ పులి సత్యం మాట్లాడుతూ.. పిల్లల్లో ఆసక్తి, ఉత్సాహం పెంచేందుకు కాపిల్ల నరేష్?తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు అందరు అంకితభావంతో పనిచేస్తున్నారని ప్రశంసించారు. ఇదే ఉత్సాహంతో ఉపాధ్యాయులందరు ముందుకు సాగాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి గ్రామ పంచాయతీ తరపున ఎప్పటికీ సహకారం అందిస్తామని, రాబోయే విద్యా సంవత్సరంలో పిల్లలకు మరింత మెరుగైన విద్య అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు కాపిల్ల నరేష్ మాట్లాడుతూ... ఈ విజయం తన ఒక్కరిదే కాదని, తన పాఠశాలకు, తనకు నిరంతరం సహకరించిన సహ ఉపాధ్యాయులందరికి చెందుతుందని అన్నారు. వారి సహకారం, ప్రోత్సాహం వల్లనే ఈ స్థాయిలో విజయం సాధించగలిగానని తెలిపారు. తనకు ఎల్లప్పుడూ మార్గదర్శకత్వం అందించిన మండల విద్యాధికారికి, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులకు, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేముల సుజాత, ఉపసర్పంచ్ క్రాంతి, వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు సురేష్ బదిలీని నిలిపివేయాలి



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం దేవుని తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న సురేష్ బదిలీని నిలిపివేయాలని మండల విద్యాధికారి ఓరుగంటి వినయ్ కుమార్ కు గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్యా మోహన్ శనివారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్యా మోహన్ మాట్లాడుతూ.... దేవుని తండా పాఠశాల ఉపాధ్యాయుడు సురేష్ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఎంతో కృషి చేస్తున్నారని, ఆయన బోధన పద్ధతుల వల్ల విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడ్డాయని, ఇలాంటి నిబద్ధత కలిగిన ఉపాధ్యాయుడిని మధ్యలో బదిలీ చేస్తే విద్యార్థుల చదువు కుంటుపడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తమ పాఠశాలకు సురేష్ సేవలు ఇంకా అవసరమని, విద్యార్థుల తల్లిదండ్రుల అభీష్టం మేరకు సురేష్ బదిలీని వెంటనే రద్దు చేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన విద్యాధికారి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన నిర్ణయం తీసుకుంటామని మండల విద్యాధికారి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నునావత్ బిక్య, బిఆర్ఎస్ యూత్ అద్యక్షులు భూక్యా గబ్బర్ సింగ్, అజ్మీరా రాజు, భూక్యా లక్ష్మన్, బానోత్ తేజ, గుగులోత్ రాములు, గుగులోత్ శేఖర్, పాఠశాల కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



వాస్తవం : తంగళ్ళపల్లి

తంగళ్లపల్లి మండల కేంద్రంలో జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని శనివారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...దివ్యాంగులు సమాజంలో సమాన హక్కులతో గౌరవంగా జీవించాలని, ప్రభుత్వం వారి సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి భూక్య రాజు, టిజిపిఎల్ క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు శంకర్ నారాయణ, తాడురు క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు రవీందర్ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర స్వామి, ఐఇఆర్ పి జి కళ్యాణి పాల్గొని దివ్యాంగుల విద్య, పునరావాసం, హక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ సి సిబ్బంది, ఎంఐఎస్, సిసిఓలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హాఫ్ సెంచరీతో చెలరేగిన మాత్రే..

పురుషుల అండర్ 19 ప్రపంచకప్‌లో భారత జట్టు అజేయంగా దూసుకెళ్తోంది. వర్ష కారణంగా 37 ఓవర్లకు కుదించిన పోరులో న్యూజిలాండ్‌పై టీమిండియా జయభేరి మోగించింది. డక్‌వర్త్ లూయిస్‌ప్రకారం స్వల్ప లక్ష్యాన్ని 13.3 ఓవర్లలోనే ఛేదించి సూపర్ సిక్స్‌కు దూసుకెళ్లింది. అంబ్రిష్(4-29), హెనిల్ పటేల్(3-23)లు ప్రత్యర్థిని కట్టడి చేయగా.. కెప్టెన్ ఆయుష్ మాత్రే(53), వైభవ్ సూర్యవంశీ(40)లు ఆకాశమే హద్దుగా విరుచుకుపడ్డారు. వీరి విధ్వంసంతో ఏడు వికెట్ల తేడాతో టీమిండియా జయకేతనం ఎగురవేసి తర్వాతి దశకు అర్హత సాధించింది. అండర్ -19 ప్రపంచకప్‌లో భారత కుర్రాళ్లు అదరగొడుతున్నారు. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాలు అద్భుతంగా రాణిస్తుండడంతో ఫేవరెట్ టీమిండియా సూపర్ సిక్స్‌లో అడుగుపెట్టింది. వరుసగా శనివారం ఆర్ఎస్ అంబ్రిష్(4-29), హెనిల్ పటేల్(3-23)లు న్యూజిలాండ్‌పై నిప్పులు చెరిగారు. పవర్ ప్లేలోనే కివీస్ టాపార్డర్‌ను కూల్చిన ఈ ద్వయం.. ఆ తర్వాత కూడా పోటీ పడి వికెట్లు తీయగా ప్రత్యర్థి135కే ఆలౌటైంది. ఆ జట్టులో సెల్విన్ సంజయ్ 28 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అనంతరం వర్షం అంతరాయంతో భారత లక్ష్యాన్ని 130గా కుదించారు. స్వల్ప ఛేదనలో ఓపెనర్ అరోన్ జార్జ్(7) విఫలమైనా.. కెప్టెన్ ఆయుష్ మాత్రే(53 : 27 బంతుల్లో 2 ఫోర్లు, 6 సిక్సర్లు), వైభవ్ సూర్యవంశీ(40)లు చితక్కొట్టారు. షార్ట్‌పిచ్ బంతుల్ని అలవోకగా ఎదుర్కొన్న మాత్రే.. అర్ధ శతకంతో జట్టు విజయానికి బాటలు వేశాడు. అతడు ఔటయ్యాక విహాన్ మల్హోత్రా(17 నాటౌట్), వేదాంత్ త్రివేది(13 నాటౌట్)లు మరో వికెట్ పడకుండా లాంఛనం పూర్తి చేశారు. వీరిద్దరూ అజేయంగా నిలవగా.. 7 వికెట్ల తేడాతో గెలుపొందిన టీమిండియా సూపర్ సిక్స్‌కు అర్హత సాధించింది.



# పెద్దపల్లి పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

**మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి**

**పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**

**వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ**

పెద్దపల్లి పట్టణంలోని 1వ వార్డులో 1.01 కోట్లు, 2వ వార్డులో 88.36 లక్షలు, 3వ వార్డులో 78.80 లక్షలు, 8వ వార్డులో 3.12 కోట్లు,9 వ వార్డులో 2.45 కోట్లు, 11 వ వార్డులో 2.94 కోట్లు,14వ వార్డులో 89.77 లక్షలు,15 వ వార్డు లో 03.33 కోట్లు,16 వ వార్డులో 84.21లక్షలు,31 వ వార్డులో 2.96 కోట్లు,32 వ వార్డులో 69.39 లక్షలు, 33 వ వార్డులో 69.94 లక్షలు మరియు 15,17 వార్డు ల్లో దీ రోడ్ల నిర్మాణం కోసం 1.65 కోట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి అవసరమైతే మరిన్ని నిధులు మంజూరు చేసానని హామీ ఇచ్చారు.సీఎం రేవంత్ రెడ్డి తాను ప్రజల కోసం ఎలాంటి అభివృద్ధి పనులు అడిగినప్పటికీ కాదనకుండా మంజూరు చేస్తున్నారని చెప్పారు.పెద్దపల్లి అభివృద్ధి ధ్యేయంగా మరింత దూకుడుగా అడుగులు వేస్తున్నామని.అర్బన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ (యుఐడీఎఫ్) నిధులు రూ.63 కోట్లు పెద్దపల్లి పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు మంజూరు చేయించడం జరిగింది అని అన్నారు. పట్టణములో ఏ వార్డులో కానీ నిలిచిపోయిన సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి చేయడం జరుగుతుంది అన్నారు.ప్రజలకు సమన్యాయం చేయడం కోసమే పనిచేస్తున్నానని నాకు ఏ వ్యాపారాలు లేవని ఎప్పుడు ప్రజల తోటే మమేకమై మీ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తున్నాను అన్నారు.గత ప్రభుత్వం పెద్దపల్లి పట్టణాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నూతన బస్సు డిపో, బైపాస్ రోడ్డు, 50 పడకల నుండి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరణ, నూతన కోర్టు భవనం లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో చేయడం జరుగుతుందని అన్నారు.అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే మరింత అభివృద్ధి జరుగుతుందన్న విషయం ప్రతి ఒక్కరికి తెలుసు అని గుర్తు చేశారు. ఇతర పార్టీల అభ్యర్థులకు ఓటు వేస్తే ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. పెద్దపల్లి పట్టణ అభివృద్ధిని, ప్రతి సమస్యను తాను ప్రత్యక్షంగా చూస్తూ పరిష్కరిస్తానని ఎమ్మెల్యే విజయరమణారావు హామీ ఇచ్చారు.నిరంతరం ప్రజల కోసం ఒకవైపు అభివృద్ధి, ఒకవైపు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటున్న తమను గుర్తించాలని ఆయన మున్సిపల్ పరిధిలోని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ ప్రజలకు,పెద్దపల్లి పట్టణ ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని తీర్చేందుకు కంటిమీద కునుకు లేకుండా పనిచేస్తున్నానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మున్సిపల్ సిబ్బంది,మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,పలు వార్డులా మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## బీఎస్పీ పార్టీ అభ్యర్థులను మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించండి

**బీఎస్పీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్**

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**

గజ్వేల్‌లో బహుజన సమాజ్ పార్టీ సమీక్ష సమావేశం శనివారం గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ భవన్ లో నియోజకవర్గ అధ్యక్షుడు కొమ్ము చంద్రం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఎస్పీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండనోళ్ళ నరేష్ హాజరై మాట్లాడుతూ... గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో బీఎస్పీ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. బహుజనులకు కేవలం బీఎస్పీ ద్వారా మాత్రమే రాజ్యాధికారం సాధ్యమని ఈ సందర్భంగా వారు తెలిపారు. ప్రజలను కేవలం ఓట్లప్పుడు వాడుకొని మిగతా సందర్భంలో కనీసం పట్టించుకోని పార్టీలకు ఓటు వేయొద్దని ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే బీఎస్పీ పార్టీకి మాత్రమే



ఓటు వేయాలని సందర్భంగా వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలైనా సంక్షేమ పథకాలు అందించడంలో పూర్తిగా విఫలమైన సందర్భంగా వారు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కనక ప్రసాద్, అసెంబ్లీ కార్యదర్శి శ్రీకాంత్ , బివిఎఫ్ కన్వీనర్ నాగరాజు పరమేష్, అనిల్ మార్కుక్ మండల అధ్యక్షుడు నవీన్, శ్రీశైలం, ఉదయ్, టోనీ బెక్కల్, ప్రసాద్ మౌర్య, మొండి కరుణాకర్, బాల్నర్సు, అనిల్, ప్రసాద్,భాను, నవీన్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం

**వాస్తవం : అడ్డగూడూరు**

క్రీడలతో మానసిక ఉల్లాసం శారీరక దృఢత్వంలభిస్తుందని ఎంఈఓ సబితా రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో క్రీ. శే. కత్తుల లింగరాజు యాదవ్ జ్ఞాపకార్థకంగాతనతో పాటు చదువుకున్న2016- 17 ఎస్. ఎస్.సి బ్యాచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ద్వితీయ కబడ్డీ క్రీడోత్సవాలను ఎంఈఓ సబిత చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కబడ్డీ నిర్వాహకులు మాట్లాడుతూ..24 నుండి 26 వరకు కబడ్డీ క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు సర్పంచ్ వనజ సైదులు,ఎంపీ ఓ ప్రేమలత,ఉప సర్పంచ్ వరిగడ్డి లోకేష్, బైరెడ్డి సందీప్ రెడ్డి, కదారి రమేష్,గజ్జల్లి రవి,షేక్ సమీర్,పయ్యావుల రమేష్,దాసరి బాలరాజ్,గుజ్జ మత్యగిరి,మహేష్, భరత్, కబడ్డీ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు



**సర్టిఫికెట్లు జారీ చేసిన**

## ఎల్ల దాయ్ బైబిల్ కాలేజ్



**వాస్తవం : జూబ్లీహిల్స్**

తెలంగాణ రాష్ట్రం ఎల్ల దాయ్ బైబిల్ కాలేజ్. ఇండియా తరపున కొడపాక గ్రామంలో 30 మంది యువతి యువకులకు గత సంవత్సరము 11 / 04 / 2025 నుండి 08 /01 / 2026 వరకు జరిగి సెకండ్‌బ్యాచ్ శిక్షణ తరగతులు ముగిశాయి ఇందులో ఉత్తీర్ణులైన విద్యార్థులకు గురువారం(22/1/2026) అభి శక్తులైన దైవజనులచే, సంఘ పెద్దల సమక్షంలో 30 మంది యువతీ యువకులకు అభిషేకించి ఎల్లదాయ్ బైబిల్ కాలేజ్ ఇండియా. వారు సర్టిఫికెట్ జారీ చేశారు.ఈ ఆర్డినేషన్ కార్యక్రమంలో వాక్య సందేశం అందించారు రెవరెండ్.డాక్టర్.సిన్ హా.ఈ కార్యక్రమంలో అభిషేకింపబడిన దైవజనులు. రెవ.రవికుమార్.బైబిల్ టీచం.కె.సాంసన్.ఆర్చ్ బిషప్,మోజస్.విజయవంతం చేశారు అని ఎల్ల - దాయ్ బైబిల్ కాలేజ్. డైరెక్టర్ స్వామి దాసు,ప్రిన్సిపల్: కె. కిరణ్ తెలిపారు.